APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | బుధవారం | 01 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 290 | పేజీలు : 12 | వెల : 5/-



## అంటార్కిటాలో పేలిన అగ్నిపర్వతం
2 లో..



## రూ.30 వేల కోట్ల రైతుభరోసా ఎగవేత



- సభల పేరుతో నాటకాలు తప్ప రైతులకు చేసిందేమీ లేదు
- మరోమారు ఎక్స్ వేదికగా రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, నీలగిరివార్త :**
30 నెలల పాలనలో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధులను ఎగ్గొటారని, పైగా సభల పేరుతో నాటకాలు ఆడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. ఏకంగా నాలుగుసార్లు రైతు భరోసా నిధులను ఎగ్గొట్టారని ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. మంగళవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై ఎక్స్ వేదికగా మాజీ మంత్రి విరుచుకుపడ్డారు. మీ 30 నెలల ముదనష్టపు పాలనలో దాదాపు రూ.30 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టడమే కాకుండా మళ్లీ సభల పేరిట నాటకాలు ఆడటానికి ఏమాత్రం సిగ్గనిపిస్తలేదా? గత రెండున్నరేళ్లలో ఎగ్గొట్టిందే ఎక్కువ అని 70 లక్షల మంది రైతులు శాపనార్థాలు పెడుతుంటే.. ఆశీర్వాద సభల పేరిట డ్రామాలా? కేవలం ఒక్క బటన్ నొక్కి వేయాల్సిన రైతుభరోసాకు కూడా బహిరంగ సభ పెట్టే.. నీ పీఆర్ స్టంట్లు చూసి రైతులు అసహ్యించు కుంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా నాలుగు సార్లు రైతుభరోసా ఎగ్గొట్టిన

మిగతా 2వ పేజీలో..




# ఇందిరమ్మ లాంటి వారే ఓడారు



- పదవి శాశ్వతం అని నేను కూడా భావించడం లేదు
- ఇచ్చిన హామీ మేరకు పనులు చేయడమే నా లక్ష్యం
- రాష్ట్రాన్ని అప్పుల బారి నుంచి గాడిన పెడుతున్నాం
- రైతులను రుణమాఫీతో ఆదుకుంటున్నాం
- కెసిఆర్ చేసిన అప్పులు తీర్చలేక చస్తున్నాం
- కెసిఆర్ హాయంలో జీతాలు కూడా సక్కగ ఇవ్వలేదు
- కన్నకూతరు ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు
- మళ్ళీ వస్తే ఫోన్ ట్యాపింగ్ తప్ప మరేమీ ఉండదు
- రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే ఛాన్స్ లేదు
- శిల్పకళావేదిక సభలో సిఎం రేవంత్ విమర్శలు

**హైదరాబాద్, నీలగిరివార్త :**
పదవి ఎవరికీ శాశ్వతం కాదని, కేవలం ఇచ్చిన మాటే శాశ్వతంగా ఉంటుందని.. నాడు ఇందిరమ్మ, ఎన్టీఆర్ లాంటి మహానాయకులే ఓడిపోయారని సిఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. నాకు కూడా అంతేనని, పదవి శాశ్వతంగా ఉంటుందని నేను కూడా భావించడం లేదన్నారు. అయితే ఉన్నన్ని నాళ్లు మంచి పనులు చేసి, మంచి వాడనిపించుకోవడమే ముఖ్యమని అన్నారు. నేను అబద్దాలు చెప్పను, చెప్పింది చేసి తీరుతా. ప్రజలకు నచ్చకపోయినా ఉన్నది ఉన్నట్లే చెప్తాను అని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ప్రజలది, రైతులది, ఆడబిడ్డలది అని భరోసా ఇచ్చారు. కేసీఆర్ లాంటి తప్పుడు పనులు తాను ఎప్పటికీ చేయనని చెప్తూ.. ఆ పశుపతిని (కేసీఆర్‌ను) నీ ఫార్మ్‌హౌస్‌లోనే బంధించాను, ఇక బయటకు రానిచ్చే ప్రసక్తే లేదు' అని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. శిల్పకళావేదిక వేదికగా జరిగిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పాలకుల తీరును ఎండగడుతూ పదునైనవ్యాఖ్యలు చేశారు. ప్రజలు బకాసురుడిని తీసుకెళ్లి ఫార్మ్ హౌస్‌లో కూర్చోబెట్టారని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆయన అన్నీ మీకే చేశాడని, మళ్లీ అధికారంలోకి రావాలని అంటున్నాడు. అసలు మనకేం చేశాడు? మళ్లీ ఎందుకు వస్తాడు అని సీఎం ప్రశ్నించారు. గత పదేళ్లలో అగ్రికల్చర్, హార్టికల్చర్‌లను పూర్తిగా పక్కనపెట్టేసి, రాష్ట్రంలో 'డ్రింకింగ్ కల్చర్' తీసుకువచ్చారని మండిపడ్డారు. బకాసురుడు చేసిన అప్పులనుమేము తీరుస్తున్నామని అన్నారు. మళ్లోసారి కేసీఆర్ వస్తే భార్యాభర్తల మాటలను వినడం తప్ప చేసేదేమీ లేదన్నారు. కన్న బిడ్డ కవిత, అల్లుడు మాట్లాడుకున్న మాటలు విన్నారని ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. 30 నెలల్లో రైతు సంక్షేమం కోసం అనేక పనులు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 19 మంది ముఖ్యమంత్రులు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లు అప్పు చేశారని, 2014 నాడు రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లే అప్పు ఉందని

మిగతా 2వ పేజీలో..

## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై విద్యార్థులకు ఊరట
### హైకోర్టులో విచారణ జూలై 6కు వాయిదా

**హైదరాబాద్, నీలగిరివార్త :**



ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే జులై 6వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో గత విచారణ సందర్భంగా జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు అప్పటివరకు కొనసాగుతాయని న్యాయస్థానం స్పష్టం చేసింది. గత విచారణలో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా విద్యార్థుల నుంచి

మిగతా 2వ పేజీలో..

## అడుగడుగునా రైతులకు కాంగ్రెస్ మోసం

- పాలమూరు పరువు తీసేలా రేవంత్ వ్యవహారం
- బోనస్ హామీలు బోగస్‌గా మారాయి
- జడ్చర్ల సభలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**మహబూబ్‌నగర్, నీలగిరివార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అడుగడుగునా రైతులను మోసం చేస్తూనే ఉందని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ముఖ్యమంత్రి ప్రవర్తన, ఆయన మాట్లాడే తీరు పాలమూరు జిల్లా పరువు తీసేలా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ నిర్వహిస్తున్నది ఆశీర్వాద సభ కాదని, అది ముమ్మాటికీ రైతు వంచన సభేనని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జడ్చర్లలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ సమయాల్లో రేవంత్ రెడ్డి మాట్లాడిన వీడియో క్లిప్పింగులను సభలో ప్రదర్శించిన హరీష్ రావు.. సీఎం అనుచిత వ్యాఖ్యల వల్ల ముఖ్యమంత్రి కుర్చీ విలువ కూడా పూర్తిగా తగ్గిపోయిందని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ ఎలాంటి హామీలు ఇవ్వకపోయినా, ప్రజలకు ఏం కావాలో ముందే గుర్తించి పనులు చేసేవారని హరీష్ రావు

మిగతా 2వ పేజీలో..



## తెలంగాణపై బిజెపి కక్ష

- ఎరువుల సరఫరాలో తీవ్ర నిర్లక్ష్యం
- బిజెపి, బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

**సిద్దిపేట, నీలగిరివార్త :**
తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం లేదు కాబట్టి ఉద్దేశపూర్వకంగా ఎరువుల సరఫరాలను తగ్గించి ఇబ్బందులు సృష్టిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎరువుల సరఫరా భారతీయ జనతా పార్టీ బాధ్యత అని చెప్పుకొచ్చారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ఎరువుల సకాలంలో విడుదల చేయడంలో

మిగతా 2వ పేజీలో..

## కాంగ్రెస్ ఢిల్లీ దర్బార్‌కు ఏటీఎంగా తెలంగాణ
### బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శ



**హైదరాబాద్, నీలగిరివార్త :**
కాంగ్రెస్ ఢిల్లీ దర్బార్‌కు తెలంగాణను ఏటీఎంగా మార్చారని భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అధ్యక్షతన మల్కాజిగిరిలోని ఔషాపూర్ రాక్ ఎంక్లేవ్‌లో జరిగిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నితిన్ నబీన్ మాట్లాడారు. మోదీ నేతృత్వంలో భాజపా వెంట నడిచేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. భాజపాను గెలిపించిన రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. దేశంలో 12 ఏళ్లలో చాలా పరివర్తన వచ్చింది. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పశ్చిమబెంగాల్‌లో ఎలా గెలిచారని చాలా మంది నన్ను అడుగుతున్నారు. భాజపా కార్యకర్తల కష్టాలతో పశ్చిమబెంగాల్‌లో గెలిచామని చెప్పాను. అక్కడ పార్టీ కార్యకర్తలను చాలా ఇబ్బందులకు గురిచేశారు. అయినా, లెక్కచేయకుండా భాజపాని గెలిపించాలనే ఆలోచనతో వారు పనిచేశారు. సర్‌పై ప్రజలకు భాజపా కార్యకర్తలు అవగాహన

మిగతా 2వ పేజీలో..



## కేంద్రమంత్రి బండికి ఊరట
### ఉప ఎన్నికల కేసు కొట్టివేత

**హైదరాబాద్, నీలగిరివార్త :**
హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో నమోదైన కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఊరట లభించింది. ఈ కేసును విచారించిన నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు బండి

మిగతా 2వ పేజీలో..

## ప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా తెలంగాణ

- హైదరాబాద్ నుంచే ప్రపంచ విమానయాన భవిష్యత్
- గ్లోబల్ ఏరోస్పేస్ దిగ్గజాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ ఆహ్వానం
- వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల పనులు త్వరలో ప్రారంభం
- కొత్తగూడెం విమానాశ్రయానికి త్వరలో గ్రీన్ సిగ్నల్
- అత్యాధునిక యుద్ధ విమానాల్లో 'మేడ్ ఇన్ తెలంగాణ'



**హైదరాబాద్, నీలగిరివార్త :**
ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమకు తెలంగాణ కొత్త కేంద్రంగా అవతరిస్తోందని, ఇకపై అత్యాధునిక విమానాలు, యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, రక్షణ వ్యవస్థల తయా రీలో హైదరాబాద్ ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలవబోతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన ఏరో మార్ట్ హైదరాబాద్-2026 అంతర్జాతీయ ఏరోస్పేస్ / డిఫెన్స్ బిజినెస్ కన్వెన్షన్ ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ, 'ప్రపంచ ఏరోస్పేస్ రంగం ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తోంది. పెట్టుబడులు, పరిశ్రమలు, అత్యాధునిక సాంకేతికతకు తెలంగాణెళి కొత్త చిరునామా' అని స్పష్టం చేశారు. భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, సూపర్‌సోనిక్ యుద్ధ విమానాలను నడిపిన వ్యక్తిగా

మిగతా 2వ పేజీలో..

## ఖనిజ నిల్వలపై మినరల్ మ్యాపింగ్

- ఖనిజాలకు విలువ జోడింపుపై ప్రత్యేక దృష్టి
- మినరల్ వెల్త్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌పై అధ్యయనం
- టెక్నాలజీ వినియోగంతో ఉచిత ఇసుక తవ్వకాల పర్యవేక్షణ
- గనుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, నీలగిరివార్త :**
రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విలువైన ఖనిజ నిల్వల్ని గుర్తించేలా మినరల్ మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. క్రిటికల్ మినరల్స్, బల్క్ మినరల్స్‌తో పాటు విలువైన లోహాలు లభ్యం అయ్యే ప్రాంతాల మ్యాపింగ్ జరగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వెలికి తీసే ఖనిజాలకు విలువ జోడించేలా ప్రాసెసింగ్ పక్రియను నిర్వహించే అంశంపైనా దృష్టి సారించాలని సూచించారు. క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఖనిజ సంపదకు సంబంధించి మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎండీసీ ద్వారా విలువైన ఖనిజాల మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు అవకాశం ఉందన్నారు. దీనిపై నిపుణులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి

మిగతా 2వ పేజీలో..

# శాంతిగూడెం గ్రామపంచాయతీలో ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

డిండి మండలం శాంతిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా బూత్ లెవల్ ఆఫీసర్ జున్ను జయమ్మ స్థానిక ప్రజలకు ఎన్యుమరేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జున్ను జయమ్మ, కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ కోల పిచ్చయ్య, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# దళిత పేదల హక్కులను వెంటనే అమలు చేయాలి

**ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు, జాబ్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కర్నాటి సుధాకర్**

**గట్టుప్పల్, జూన్ 30 (నీలగిరి వార్త):**

దళిత పేదలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి కర్నాటి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మంగళవారం గట్టుప్పల్ మండల కేంద్రంలోని దళితవాడలో నిర్వహించిన ఇంటింటి సర్వేలో భాగంగా సంఘం నాయకులు పేద కుటుంబాలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన కర్నాటి సుధాకర్.. ఎన్నికల సమయంలో ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు పూర్తవుతున్నా వేలాది నిరుపేద కుటుంబాలు ఇప్పటికీ సొంత ఇంటి కల నెరవేరకుండా ఎదురు చూస్తున్నాయని విమర్శించారు.

గట్టుప్పల్‌లో గతంలో దళితులకు కేటాయించిన భూములను అభివృద్ధి పనుల పేరుతో ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, వాటికి బదులుగా ఇప్పటివరకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వలేదని అన్నారు. భూమి కోల్పోయిన ప్రతి కుటుంబానికి వెంటనే ఇంటి స్థలం కేటాయించి, ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని కోరారు.

ఉపాధి హామీ పథకంలో పనిచేసే అర్హులైన దళితులకు మూడేళ్లుగా జాబ్ కార్డులు ఇవ్వకపోవడంతో ఉపాధి అవకాశాలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న జాబ్ కార్డులను వెంటనే జారీ చేసి పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు 50 ఏళ్లు నిండిన తర్వాత నెలకు రూ.5 వేల పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదని ఆరోపించారు. అలాగే అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పేదల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు ముసుకు బుచ్చిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెన్నయ్య, బొబ్బల చంద్రయ్య, ఖమ్మం చిన్న యాదయ్య, మొద్దు గాలయ్య, రాములమ్మ, కురుమతి అబ్బయ్య, బాలయ్య, బరిగల బిక్షం, అంజమ్మ, పుల్లమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ గ్రామంలో విజయవంతంగా ముగిసిన ఎస్ఐఆర్ కార్యక్రమం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని కమలాపూర్ గ్రామంలో సమగ్ర సవరణ ఓటర్ పత్రాలను పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా జరిగింది. జరిగిందని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నర్ర రేఖ బాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపూర్ గ్రామ ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా గ్రామంలో మంగళవారం ఎస్ఐఆర్ కార్యక్రమం అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రేపని పద్మ యాదయ్య, కాంగ్రెస్ వార్డు మెంబర్లు శిమర్ల మధు, నల్ల పెద్దయ్య, గ్రామ కాంగ్రెస్ అనుపటి లక్ష్మయ్య, నలగాసు నరసింహ,నర్రా కిషోర్,నారమోనిఆంజనేయులు,నేతాల మల్లయ్య, జాజాల ప్రశాంత్, నంద్యాల సురేష్, పల్లపు వెంకటయ్య, పల్లపు నరేష్, గ్రామ ప్రముఖులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం : సర్పంచి దున్నా శ్రీనివాస్

తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం మంగళవారం విడుదల చేస్తున్న రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంను మండల కేంద్రంలో రైతు వేదిక నందు వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వరితోపాటు, ఆరు తడి పంటలపై అవగాహన కల్పిస్తూ, ఇతర పంటలైన ఆయిల్ పామ్ వంట సాగును ప్రోత్సహిస్తూ రైతులకు సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు.రైతులకు 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను విడుదల చేయటం హర్షించదగ్గ విషయమన్నారు.గత ప్రభుత్వం రద్దు చేసిన యాంత్రీకరణ వ్యవసాయ పనిముట్లను ఇప్పుడు ప్రజా ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తూ రైతును రాజును చేయటమే లక్ష్యంగా ప్రభుత్వం పని పనిచేస్తుందన్నారు. హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు రైతులు పూర్తిస్థాయిలో భూములను సాగు చేసుకునేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ లు ఏర్పాటు చేసి రైతుల పక్షపాతిగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఓ మల్సూర్,ఏఈఓ వెంకటరెడ్డి,వార్డ్ సభ్యులు దున్న లింగయ,రైతులు పాతకోట్ల నాగేశ్వరరావు,యలక సంజీవరెడ్డి,దాసరి శ్రీను,తంగెళ్ల లింగయ్య,శంబయ్య ప్రసాద్ పాల్గొన్నారు..



# ప్రకృతి పరిరక్షణే లక్ష్యం: శాంతిగూడెంలో వన మహోత్సవం

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

పచ్చని ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని చాటిచెప్పేలా శాంతిగూడెం గ్రామ పంచాయతీలో 'వన మహోత్సవ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిండి మండలంలోని శాంతిగూడెం గ్రామ సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. "ప్రతి ఇంటికీ ఒక మొక్క - ప్రతి ఒక్కరికీ ఒక బాధ్యత" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈ క్రింది వారు పాల్గొని మొక్కలు నాటారు: ఉప సర్పంచ్: కోలా రమణమ్మ పిచ్చయ్య పంచాయతీ కార్యదర్శి: జున్ను వేణు ఫీల్డ్ అసిస్టెంట్: బర్పటి శ్రీను వీరితో పాటు వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి, ప్రకృతిని కాపాడాలని పిలుపునిచ్చారు.



# దేవరకొండ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ కె.ఆర్. రెడ్డి పదవీ విరమణ

**శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఆర్టీసీ డిపోలో సుదీర్ఘకాలం పాటు డ్రైవర్‌గా విధులు నిర్వహించి, నేడు పదవీ విరమణ పొందుతున్న కె.ఆర్. రెడ్డికి డిపో సిబ్బంది మరియు కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో డిపో మేనేజర్ విజయకుమార్ మాట్లాడుతూ, కె.ఆర్. రెడ్డి సంస్థకు అందించిన సేవలు చి ం స ్మ ం ణీ య ం వ ం ని కొనియాడారు. సమావేశంలో డిపో మేనేజర్ విజయ కుమారి మాట్లాడుతూ."కె.ఆర్. రెడ్డి సంస్థ పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేశారు. అధికారుల మన్ననలు పొందడమే కాకుండా, తోటి ఉద్యోగులతో ఎంతో స్నేహపూర్వకంగా మెలిగేవారు. ఆయన క్రమశిక్షణ, పని పట్ల అంకితభావం అందరికీ ఆదర్శప్రాయం," అని పేర్కొన్నారు. తోటి ఉద్యోగుల ప్రశంసలు: ఈ కార్యక్రమంలో పాల్గొన్న తోటి డ్రైవర్లు, కండక్టర్లు మాట్లాడుతూ, కె.ఆర్. రెడ్డి వృత్తి పట్ల చూపే నిబద్ధత తమకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రయాణికులతో ఆయన వ్యవహరించే తీరు, మాట్లాడే పద్ధతి ఎంతో హుందాగా ఉండేవని, ఆయనతో కలిసి పనిచేయడం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్. రెడ్డి సతీమణి అన్నపూర్ణ, కుమారుడు పవన్ కుమార్, కోడలు కృతి ,అల్లుడు ప్రణవ్, కుమార్తె నిహారిక, తమ్ముళ్లు గోవర్ధన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిలతో పాటు డిపో మేనేజర్ విజయకుమార్, ఎం.ఎఫ్. కృష్ణయ్య, ఏడీసీ దీప్లాల్, వెల్ఫేర్ బోర్డు సభ్యులు పాపారాజు, రాజేందర్, నారాయణ, ఆర్టీసీ సిబ్బంది, తోటి డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు కె.ఆర్. రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# పూర్వీకుల స్మరణలో72 గంటల కఠోర మౌన దీక్షను విజయవంతంగా పూర్తి చేసిన ఎస్. రాము చౌహాన్

**దేవరకొండ నీలగిరి వార్త**

తెల్దేరిపల్లి గ్రామానికి చెందిన, మలక్‌పేట ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ తమ వంశపారంపర్య పూర్వీకులను స్మరించుకుంటూ, వారి ఆశీస్సులు పొందేందుకు అత్యంత కఠోరమైన మౌన దీక్షను చేపట్టారు. తన తాతగారైన శ్రీశ్రీశ్రీ సేవ్య సాద్ భగవాన్ వారి స్ఫూర్తితో, స్థానిక శ్రీ బాలాజీ మందిరంలో ఆయన వరుసగా 72 గంటల పాటు నిరంతర మౌన దీక్షను నిర్వహించారు. కఠిన నియమ నిబంధనలతో సాగిన ఈ ఆధ్యాత్మిక దీక్షను ఆయన నేడు విజయవంతంగా విరమించారు. ఈ సందర్భంగా ఎస్. రాము చౌహాన్ మాట్లాడుతూ."మన పూర్వీకులు మనకు అందించిన సంస్కృతి, సంప్రదాయాలను మరియు వారి ఆశీస్సులను స్మరించుకోవడం మన బాధ్యత. తాతగారి మార్గదర్శకత్వంలో, ఆధ్యాత్మిక చింతనతో కూడిన ఈ మౌన దీక్ష నాకు ఎంతో మానసిక ప్రశాంతతను మరియు నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది. సమాజ శ్రేయస్సు కోసం, కుటుంబ సభ్యులందరిపై పూర్వీకుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ ఈ దీక్షను చేపట్టాను," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు గ్రామస్థులు, సన్నిహితులు మరియు శ్రేయోభిలాషులు హాజరై ఆయనకు అభినందనలు తెలిపారు. సభావట్ సేవ్య, సభావత్ రవి పూజారి పాండు నాయక్, మూడవ హథిరాం, చెన్నారం గ్రామం నుండి వందలాదిగా భక్తులు హాజరయ్యారు



# నకిరేకల్ ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్ పదవీ విరమణ సభ ఘనం

**దేవరకొండ నీలగిరి వార్త**



నకిరేకల్ ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్ (గ్రేడ్-1)గా ఎంతో బాధ్యతాయుతంగా సేవలందించిన అధికారి మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో వీడ్కోలు మరియు పదవీ విరమణ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, నర్సింగ్ సూపరింటెండెంట్ తన సుదీర్ఘ వృత్తి జీవితంలో ఎంతో నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేశారని కొనియాడారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆమె అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి వైద్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. వారి బాధ్యతాయుతమైన సేవలను అభినందిస్తూ, రాబోయే పదవీ విరమణ జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఇతర వైద్య నిపుణులు పాల్గొని వీడ్కోలు పలికారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పదవి బాధ్యతలు చేపట్టిన జె.జీవన్ కుమార్.

**జయశంకర్ భూపాలపల్లినీలగిరి వార్త , జూన్ 30:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు నూతనంగా వచ్చిన ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్ కుమార్ కి గణ స్వాగతం లభించింది. జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు పాల్గొని ప్రధాన న్యాయమూర్తి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్యచంద్రకళ నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా జె. జీవన్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు. సీనియర్ సివిల్ జడ్జి టి. కన్నయ్య లాల్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏ. రాములు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, అడిషనల్ మరియు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లు బల్లా మహేందర్, ఇందారపు శివకుమార్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ పుప్పాల శ్రీనివాస్, కే. అక్షయ, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జమ్మికుంట వాసులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

## అభివృద్ధి సంక్షేమం ప్రజాపాలన లక్ష్యం.. ప్రణవ్ బాబు..

**నీలగిరి వార్త జూన్ 30...**

ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పాలనలో నిరుపేదలైన లబ్ధిదారులకు సంక్షేమం అభివృద్ధి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం నాడు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మంది,30 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు నేరుగా అందజేశారు. నిరుపేదలు పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో అండగా ఉంటుందని, ఇప్పటివరకు హుజురాబాద్ లో సుమారు 10కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో పారదర్శకతను పాటిస్తున్నామని త్వరలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వబోతున్నామని అన్నారు. సంక్షేమ పథకాల విషయంలో ఏవరైనా డబ్బులు అడిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ప్రజా ప్రజాప్రతినిధులు, మండలాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# ప్రజాబాట కార్యక్రమంలో విద్యుత్ భద్రతపై విస్తృత అవగాహన

**నీలగిరి వార్త**


హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని హుజూరాబాద్ టౌన్ సెక్షన్‌లో మంగళవారం నిర్వహించిన 'ప్రజాబాట' కార్యక్రమంలో విద్యుత్ భద్రతపై వినియోగదారులు, వ్యవసాయదారులకు విస్తృత అవగాహన కల్పించామని కరీంనగర్ డీఈ (టెక్నికల్ అండ్ సేఫ్టీ) శ్రీ ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందికి విధి నిర్వహణలో ప్రతి ఉద్యోగి 'వన్ మినిట్ సేఫ్టీ' సూత్రాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి పని ప్రారంభించే ముందు ప్రమాదాలను అంచనా వేసి, అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని వివరించారు.వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా ఫ్యూజ్‌లు మార్చేందుకు ప్రయత్నించవద్దని, ఏవైనా లోపాలు తలెత్తినప్పుడు వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్కు సమాచారం అందించాలని సూచించారు.వ్యవసాయ మోటార్లకు అదనపు లోడ్లు ఉపయోగిస్తున్న రైతులు 5 హెచ్‌పీ నుంచి 7.5 హెచ్‌పీ వరకు అదనపు లోడ్లను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించుకోవాలని అవగాహన కల్పించారు.అదేవిధంగా, విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడం, ప్రమాదాల నివారణ లక్ష్యంగా పొడవైన విద్యుత్ లైన్లపై మధ్య స్తంభాల ఏర్పాటు, దెబ్బతిన్న షార్ట్ పోల్స్ మార్పిడి, వదులుగా ఉన్న వైర్ల (లూజ్ స్పాన్లు) సరిదిద్దడం, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ స్తంభాల ప్లింత్‌లను ఎత్తు పెంచడం, వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ప్రజల భాగస్వామ్యంతో విద్యుత్ భద్రతను మరింత బలోపేతం చేసి, అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే టీజీఎన్‌పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏఈ (ఆపరేషన్), ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు




# సహకార సంఘాలను బలోపేతం చేయాలి. ఎమ్మెల్యే జీఎస్సార్...

**నీలగిరి వార్త జూన్ 30:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన సహకార సంఘాల వారోత్సవ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాలు కీలక భూమిక పోషిస్తున్నాయని అన్నారు. రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకుంటూ సంఘాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు ప్రతి రైతుకు చేరేలా సహకార సంఘాలు కృషి చేయాలని తెలిపారు. అనంతరం సహకార సంఘం సభ్యులు, రైతులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డి.సి.ఓ వాలియా నాయక్, పిఎసిఎస్ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచి కావటి రజిత రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు,సహకార సంఘం ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని శాఖల అధికారులు వన మహోత్సవంలో మొక్కలు నాటాలి.

**నీలగిరి వార్త**

వన మహోత్సవంలో శాఖల వారీగా కేటాయించిన లక్ష్యం మేర మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వన మహోత్సవంపై అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డితో కలిసి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం జిల్లాలో నిర్వహించనున్న వన మహోత్సవంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి శాఖల వారిగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని ఆదేశించారు.ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 25.269 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, వివరాలను అటవీశాఖ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. మొక్కలు నాటేందుకు వీలుగా మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీల వారీగా ఖాళీ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి, జెన్కో, ఏఎంఆర్ సంస్థలు కూడా ఈ వన మహోత్సవ కార్యక్రమాల్లో భాగస్వామ్యమై మొక్కలు నాటాలని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దేశాభివృద్ధిలో గణాంకాల పాత్ర అత్యంత కీలకం.సీ పీ ఓ జవహర్ లాల్.

**నీలగిరి వార్త :**

దేశ మరియు జిల్లా అభివృద్ధిలో గణాంకాల పాత్ర అత్యంత కీలకమని సీపీఓ జవహర్ లాల్ పేర్కొన్నారు ప్రఖ్యాత గణాంక శాస్త్రవేత్త పి.సి. మహలనోబిస్ జ్ఞాపకార్థం సీపీఓ. కార్యాలయంలో జాతీయ గణాంక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఓ.జవహర్ లాల్మా ట్లాడుతూ...దేశ అభివృద్ధిలో పిసి మహాలనోబిస్ చేసిన విశేష సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం జూన్ 29న జాతీయ గణాంక దినోత్సవంను ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. ముఖ్యంగా 2వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ ఈ దినోత్సవానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రణాళికా అధికారి జవహర్ లాల్ సభాధ్యక్షత వహించగా, రిటైర్డ్ సి.పి.ఓ శామ్యుల్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. దేశ మరియు జిల్లా అభివృద్ధిలో గణాంకాల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయి నుండి సేకరించే ఖచ్చితమైన మరియు వాస్తవ డేటా ప్రభుత్వ విధి, విధానాల రూపకల్పనకు, అమలుకు మరియు కొత్త ప్రణాళికల అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. జాతీయ ఆదాయం పెరుగుదలకు కూడా గణాంకాల ప్రాముఖ్యత ఎంతో ఉందని ఆయన తెలిపారు. సీ పీ ఓ శామ్యుల్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి సిబ్బంది సమయానికి రియల్ టైమ్ డేటాను సమర్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. నిర్ణీత సర్వేలను గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఉద్యోగులు మానసికంగా దృఢంగా ఉండి తమ విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. గణాంక శాఖలో పనిచేయడం తనకు గొప్ప అనుభవమని, ఈ శాఖ ఉద్యోగులందరూ తన కుటుంబ సభ్యుల్లాంటివారని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో గణాంక అధికారులు ఎం. కిష్టయ్య, ఎం. వెంకటేశ్వర్లు, ఉప గణాంక అధికారులు కె. మహేష్, బి. బాబులాల్, సతీష్ మరియు ఇతర గణాంక అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# జన్మదినం పురస్కరించుకొని హరిత సేనలో పాల్గొని మొక్క నాటిన చొప్పదండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**నీలగిరి వార్త**

మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేవలో భాగంగా కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో తన జన్మదినం పురష్కరించుకొని చొప్పదండి నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వారి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మామిడి మొక్క నాటారు.ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ ఈరోజు నా జన్మదినన్ని పురస్కరించుకోనీ మా వ్యవసాయ క్షేత్రంలో స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలిసి ఒక మొక్క నాటడం జరిగిందని మాజి ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హరిత హారం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్థాపించి స్ఫూర్తితో తెలంగాణలో మరియు భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మనవలీ మనగడకు చెట్ల అవసరం ఎంతగానో ఆక్సిజన్ అందించి పర్యావరణానికి తోడ్పడుతుంది కాబట్టి పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటే అనవాయితీ తీసుకువచ్చారని అన్నారు. డిల్లీలాంటి మహా నగరాలలో పిల్లలకు సరైన ఆక్సిజన్ అందక ఎంత ఇబ్బంది పడుతున్నారో మనం అందరం చూస్తున్నాం కాబట్టి మొక్కలు నాటుధాం పర్యావరాన్ని కాపాడుదాం అని తెలియజేసారు..ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు నవీన్ కర్ణాకర్ మధు జగన్ సతీష్ అఖిల్ కార్యకర్తలు మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పాత్రికేయుల పిల్లలకు ఫీజుల్లో గరిష్ఠ రాయితీ.

## ప్రైవేట్ పాఠశాలలకు డీఈఓ రాజేందర్ ఆదేశాలు.

**నీలగిరి వార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు గరిష్ఠ స్థాయిలో(50 శాతం) ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. రాజేందర్ ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్స్ (టీఎస్‌జేయూ) జిల్లా శాఖ, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖలు చేసిన వినతుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీఈఓ వెల్లడించారు. జిల్లాలోని అన్ని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మానవతా దృక్పథంతో జర్నలిస్టుల పిల్లలకు గరిష్ఠ ఫీజు రాయితీ కల్పించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత మండల విద్యాధికారుల (ఎంఈఓలు) ద్వారా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు సూచనలు జారీ చేశారు.డీఈఓ జారీ చేసిన ఈ ఉత్తర్వులను జిల్లాలోని పాత్రికేయ సంఘాల ప్రతినిధులు స్వాగతిస్తూ, పాత్రికేయ కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# గంగ ఫిల్టర్ బెడ్ పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర.

**నీలగిరి వార్త**

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి నగంగ వాటర్ ఫిల్టర్ బెడ్‌ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...సింగరేణి కార్మికులకు తాగునీటి సరఫరా నిలిచిపోయిందని స్థానికులు, కార్మికులు మరియు మా కౌన్సిలర్లు నా ద్రుష్టికి తీసుకురాగ నేడు గంగ ఫిల్టర్ బెడ్ సందర్శించడం జరిగిందని, ఇక్కడ సింగరేణి కార్మికులకు, స్థానిక ప్రజలకు మంచి నీళ్లు అందించే ఈ ఫిల్టర్ బెడ్ లోని మోటార్లు చాలా పాతవి అయినట్లు గుర్తించడం జరిగింది. ఇక్కడ కొన్ని మోటార్లు పనిచేస్తే మరికొన్ని రిపేరు కావడం తో నీటి సరఫరాలో ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు.కావున సింగరేణి యాజమాన్యం కార్మికుల వెల్ఫేర్ దృష్టిలో ఉంచుకొని పనిచేయని మోటార్లను అత్యవసరంగా మరమ్మతు చేయించి కార్మికులకు నీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు.సింగరేణి కార్మికులు నీటి కోసం ఇబ్బందులు పడకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకుని సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మికుల సంక్షేమమే తమ ప్రాధాన్యత అని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల విషయంలో నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు.



## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం మెద్చల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారనీ, ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం, రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు..ఈ సమావేశానికి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ హాజరై పార్టీ సంస్థాగత బలోపేతం, సభ్యత్వ విస్తరణ, రాబోయే కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యాచరణ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య నిరంతరం ఉండి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చింది. తెలంగాణలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని సూచించింది. ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం సూచించిన కార్యాచరణను రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేస్తూ, ఓబీసీ వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలను పార్టీకి మరింత చేరువ చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు.



## మదీనగూడ డివిజన్‌లో డ్వాక్రా మహిళలకు ఘనంగా ఉచిత చీరల పంపిణీ.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

తెలంగాణ ప్రభుత్వ మహిళా సంక్షేమ పథకాలలో భాగంగా 237 మదీనగూడ డివిజన్ పరిధిలోని డ్వాక్రా పొదుపు సంఘాల మహిళా సభ్యులకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ హాజరై, మహిళా లబ్ధిదారులకు స్వయంగా చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ పి ఆశ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి , యాదగిరి , సుదీష్ , రాజు , భగత్ , శ్రవణ్ , వీరేందర్ , గోపి , సిరీష , రవళి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అందరూ కలిసి కృషి చేస్తున్నారు.



## మియాపూర్‌లో నూతన బౌండ్రి బైట్స్ డ్రైవ్-ఇన్ అభిరుచి కిచెన్ ప్రారంభం

### రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ..

**మియాపూర్ నీలగిరి వార్త..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్‌పేట్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బౌండ్రి బైట్స్ డ్రైవ్-ఇన్ అభిరుచి కిచెన్ ను పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి బౌండ్రి బైట్స్ డ్రైవ్-ఇన్ అభిరుచి కిచెన్ ని ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ, మియాపూర్ ప్రాంతంలో రోజురోజుకు వ్యాపార, వాణిజ్య రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని, నూతనంగా ప్రారంభమవుతున్న వ్యాపార సంస్థలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం సంతోషకరమని అన్నారు. సంస్థ యజమానులు నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు.బౌండ్రి బైట్స్ డ్రైవ్-ఇన్ అభిరుచి కిచెన్ నిర్వాహకులు మాట్లాడుతూ వినియోగదారులకు రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడమే తమ లక్ష్యమని, కుటుంబ సమేతంగా వచ్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో భోజనం చేసేలా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, రాజకీయ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సంస్థ ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం అతిథులను నిర్వాహకులు ఘనంగా సత్కరించి, వచ్చిన వారికి ఆతిథ్యం అందించారు.






## శేరిలింగంపల్లిలో పిసిసి లేబర్ సెల్ నూతన నియామకాలు..

### టి పి సి సి ఇంచార్జ్ సంగిశెట్టి జగదీశ్వర్ రావు, చైర్మెన్ రాంబాగ్ ప్రకాశ్ గౌడ్ ల ఆదేశాలమేరకు నూతన నియామకాలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

. మంగళ వారం రోజు టిపిసిసి రాష్ట్ర లేబర్ సెల్ వైస్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి నివాసంలో నూతన నియామకాలను శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల వీరేందర్ గౌడ్ ల నేతృత్వంలో మాదాపూర్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షురాలుగా ఎన్ శ్రీజరెడ్డి, ఉపాధ్యక్షురాలుగా శశిరేఖ, చందానగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలుగా నాజియా బేగం, మాదాపూర్ డివిజన్ సెక్రటరీలుగా మోహన్, చైతన్యలకు నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి చందానగర్ డివిజన్ అధ్యక్షురాలు పి.శాంత , ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు జి.రవి, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి , వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస్ రావు , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాలు తీసుకున్న నాయకులు, నాయకురాళ్ళు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పగించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.



## హఫీజ్‌పేట్ డివిజన్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఇంటింటి సర్వే.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

మంగళ వారం రోజు హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్వేన్ కాలనీలో బూత్ నంబర్స్ 211, 212 పరిధిలో ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియపై ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు, బీఎల్ఏలు, బీఎల్వోలు, స్థానిక బీజేపీ సీనియర్ నాయకులు శ్రీధర్ , కోటేశ్వర్ రావు , రవి గౌడ్ లతో కలిసి బిజెపి రాష్ట్ర నాయకులు మహేష్ యాదవ్ సర్వే కార్యక్రమాన్ని సందర్శించి, ఎస్ఐఆర్ ప్రక్రియ క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతోందో పరిశీలించారు.ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, ప్రతి అర్హులైన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా సూచనలు చేయడం జరిగింది. ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి, తమ వివరాలను సరైన విధంగా అందించాలని కోరారు.



## ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చెయ్యొద్దు.

### విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలె..

### బీసీ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎత్తిరి భీమ్ రాజ్..

### కళాశాలల బంద్ విజయవంతం..

**హయత్ నీలగిరి వార్త :**



విద్యార్థుల ఉన్నత చదువుకు ఎంతో ఉపయోగపడుతున్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేయొద్దని బీసీ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎత్తిరి భీమ్ రాజ్ కోరారు. ఈ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని పేర్కొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు కాలేజ్ బంద్ లో భాగంగా మంగళవారం హయత్ నగర్ లోని వివిధ కళాశాల బంద్ లో ఆయన పాల్గొని విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎత్తిరి భీమ్ రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్ విజయవంతమైందన్నారు. రాష్ట్రంలో 14 లక్షల మంది బిసి, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజు బకాయిలు స్కాలర్షిప్లు 8వేల కోట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలానే కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 ని వెంటనే రద్దు చేసి ఫీజు రీయింబర్స్మెంట్ పాత విధానాన్ని పునర్దించాలని కోరారు. ఈ కొత్త జీవో ఆచరణలో అమల్లో సాధ్యం కాదని ఏ కాలేజీ కూడా ఈ విధానాన్ని ఒప్పుకోదని, విద్యార్థులు తమ చేతి నుండి ఫీజులు కట్టలేరని పాత విధానంలో ఏమైనా లోపాలు ఉంటే సరిచేయాలని సూచించారు. అంతేకాకుండా 8వేల కోట్ల ఫీజు బకాయిలు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం 100 కోట్లు విడుదల చేయడం ద్వారా ఇవి ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తు ఉన్న విద్యార్థులపై దృష్టి సారించి ఈ సమస్యకు ముగింపు పలకాలని లేనిపక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతో పాటు బీసీ సంఘం నాయకులు మణి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త డ్రైనేజ్ లైన్ మంజూరు చేయాలి డివిజన్ అధ్యక్షులు పారంద మహేష్

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

హయత్ నగర్, లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ రోడ్ నెంబర్ 2 మరియు 3 లో గత ఆరు సంవత్సరాలుగా తరచూ డ్రైనేజీ ఓవర్‌ఫ్లో అవుతూ మురికి నీరు ఇళ్లలోకి చేరుతుందని బృందావన్ కాలనీ అధ్యక్షులు ప్రారంభం మహేష్ అన్నారు.దీని కారణంగా కాలనీ ప్రజలు తీవ్ర దుర్వాసనకు గురవుతూ విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధుల బారిన పడుతున్నారని,ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లల ఆరోగ్యం దెబ్బతింటోంది.కాలనీ అసోసియేషన్ తరపున కొత్త డ్రైనేజీ లైన్ మంజూరు చేయాలని గతంలో అనేక సార్లు స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారికి జోనల్ కమిషనర్ గారికిఅధికారులకు అర్జీలు పెట్టుకున్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని,కావున, ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే కాలనీకి కొత్త డ్రైనేజీ లైన్ మంజూరు చేసి, ఈ నరకయాతన నుండి విముక్తి కలిగించాలని కోరుతున్నారు.



## సిపిఐ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల.

### సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**

సిపిఐ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ కు సంబంధించిన వాల్ పోస్టర్లు నిజాంపేట్లో విడుదల చేయడం జరిగింది. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఇరవై సంవత్సరాలకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రోగ్రాం సర్ అని అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ పార్టీ ఓట్ల ఏరువేత పేరుతో ఓట్లను దొంగతనం చేస్తున్నది అని అన్నారు. అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండి ఓటు హక్కును కాపాడుకోవాలని అన్నారు . సర్ కార్యక్రమనికి సరైన ప్రచారం చేయటంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయి అని వారు అన్నారు. చాలా మందికి సర్ పైన సరైన అవగాహనా లేదు అని ఇంటింటికి వెళ్లి అప్లికేషన్ ఫారాలు పంచె బిఎల్ఓ ఫారాలు ఇచ్చి వెళ్తున్నారు తప్ప ప్రజలకు సరైన అవగాహనా చేయడం లేదు అని వారు అన్నారు. కనుక ప్రజలకు సరైన అవగాహనా కలిపించే బాధ్యత ప్రభుత్వల పై వుంది. అని, పెద్ద ఎత్తున ప్రచారం చేయాలనీ వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పొన్నకంటి దస్తగిరి, నర్సమ్మ, అమృత, నాగమణి, ముత్యాలు, సత్తమ్మ, లక్ష్మి, అమృత తదితరులు పాల్గొన్నారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించిన రూ.రెండు లక్షల విలువ గల 7 చెక్కులను లబ్ధిదారులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప భరోసాగా నిలుస్తుంది అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, కొర్ర శంకర్ నాయక్, భరత్ కుమార్, సాయి యాదవ్, వార్డ్ ప్రెసిడెంట్ బి.నవీన్,నాయకులు ఉస్మాన్, శ్రీశైలం యాదవ్, కిషన్, ప్రభాకర్, రాజీ రెడ్డి మరియు స్థానిక నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.లి





# జనసేన బలోపేతమే లక్ష్యం పార్టీ పదవుల కోసం దరఖాస్తుల ఆహ్వానం టీవీ రామారావు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : కొవ్వూరు, జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు మరింత పటిష్టం చేసేందుకు పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి, వారికి సముచిత గౌరవం కల్పించడమే లక్ష్యంగా కొవ్వూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి టీవీ రామారావు కార్యచరణను ప్రకటించారు. కొవ్వూరులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ గెలుపులో అహర్నిశలు శ్రమించిన ప్రతి కార్యకర్త సేవలను గుర్తించాలని తమ నాయకుడు పవన్ కళ్యాణ్ భావిస్తున్నారని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా నియోజకవర్గ, మండల మరియు జిల్లా స్థాయిల్లో పదవులను ఆశిస్తున్న జనసైనికులు, వీర మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందుకోసం ప్రత్యేకంగా 'పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ'ని ఏర్పాటు చేశామని, వచ్చే ఐదు రోజుల పాటు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. ఆసక్తి గలవారు తమ వివరాలు, గతంలో పార్టీకి అందించిన సేవలు, ఆశిస్తున్న పదవుల వివరాలను స్పష్టంగా పేర్కొంటూ రాజమహేంద్రవరం డి-మార్ట్ పక్కన ఉన్న జిల్లా పార్టీ కార్యాలయంలో లేదా కొవ్వూరు నియోజకవర్గ కార్యాలయంలో సమర్పించవచ్చని సూచించారు. ఈ దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని, కార్యకర్తలను నాలుగు విభాగాలుగా విభజించి ఆన్‌లైన్ విధానంలో వివరాలను నమోదు చేస్తామని, తదుపరి జిల్లా కమిటీ సమక్షంలో అర్హులైన వారికి బాధ్యతలు అప్పగిస్తామని రామారావు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న 20 లక్షల సభ్యత్వాలను వచ్చే ఏడాది నాటికి 50 లక్షలకు చేర్చాలన్నదే పార్టీ అధిష్టానం లక్ష్యమని, దీనిని సాధించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దరఖాస్తు నమూనాలు ఆన్‌లైన్‌లో మరియు కొవ్వూరు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు నామన చిన భూరయ్య, అంబటి నాగరాజు, కన్నాజి రామాంజనేయులు, గన్రే శ్రీనివాసరావు, సిద్దా సీతారామకృష్ణ, కల్లూరి సుబ్రహ్మణ్యం, ఎరుబండి సురేష్, చిడిపి రమేష్, బోడెం సుబ్రహ్మణ్య శర్మ, విత్తం నాని తదితరులు పాల్గొన్నారు.




# అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి చోరీ. నిందితుడికి ఏడాదిన్నర జైలు శిక్ష

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు: అర్ధరాత్రి వేళ ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడిన వ్యక్తికి కొవ్వూరు కోర్టు ఏడాదిన్నర జైలు శిక్ష మరియు 500 రూపాయలుజరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్టు . కొవ్వూరు పట్టణ సీఐ విశ్వం తెలిపారు ఈ ఘటనకు సంబంధించిన వివరాలను కొవ్వూరు పట్టణ ఇన్‌స్పెక్టర్ పి. విశ్వం వెల్లడించారు. 2025వ సంవత్సరంలో కొవ్వూరు మండలం ఆరికిరేవుల గ్రామానికి చెందిన బీరా చక్రవర్తి ఇంటిలోకి, రాజమహేంద్రవరం పట్టణానికి చెందిన ముంగర సాయి సాగర్ అనే వ్యక్తి అర్ధరాత్రి సమయంలో ప్రవేశించాడు. ఇంట్లోని బీరువాను పగలగొట్టి చోరీకి పాల్పడ్డాడు. ఈ ఘటనపై అప్పట్లోనే కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అరెస్టు రిమాండ్ కి తరలించారుఈ కేసును విచారించిన కొవ్వూరు సెకండ్ క్లాస్ ఏజేఎఫ్సీఎం కోర్టు జడ్జి కె. నాగలక్ష్మి, నిందితుడు నేరాన్ని అంగీకరించిన దృష్ట్యా అతనికి 18 నెలల (ఏడాదిన్నర) జైలు శిక్షతో పాటు 500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. అని తెలిపారు.

# సింధు ఆసుపత్రిలో ముద్రగడ పద్మనాభం పరామర్శ మార్గాని భరత్, తోట రామకృష్ణ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

హైదరాబాద్: మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం ప్రస్తుతం హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ మరియు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ ఆసుపత్రికి వెళ్లి ముద్రగడను పరామర్శించారు. ముద్రగడ కుమారుడు, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ గిరిబాబును కలిసిన భరత్ మరియు రామకృష్ణ, ఆయన ఆరోగ్య పరిస్థితిని మరియు అందుతున్న వైద్య చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



# రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో SIR ఇంచార్జ్‌లతో సమీక్షా సమావేశం

నీలగిరి వార్త

భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (SIR) పురోగతిపై రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మంగళవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇంచార్జ్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఇంటికి చేరుకుని SIR ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు, ఇంచార్జ్‌లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. SIR ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని, విజన్‌లో, గ్రామాల్లో రోజువారీ పురోగతిని పర్యవేక్షిస్తూ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డివిజన్, గ్రామాల ఇంచార్జ్‌లు తమ పరిధిలో జరుగుతున్న SIR కార్యక్రమం పురోగతిని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సమావేశం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పోరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిది ఆర్థిక భరోసా కల్పిస్తుంది. ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి:ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించే ప్రక్రియను కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కొనసాగిస్తోందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి మండల పరిధిలోని అన్నదేవరపేట, బల్లిపాడు, మలకపల్లి, పెద్దేవం, పోచవరం, ప్రక్కిలంక, తాడిపూడి, తాళ్లపూడి, తిరగుడుమెట్ట, వేగేశ్వరపురం గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 15 లక్షల 53 వేల 21 చెక్కులను వారి ఇంటి వద్దకే వెళ్లి లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అందజేశారు.
ఈ సందర్భంగా లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సిద్దా దుర్గారావు కోడి శంకరం నామన చిన్న బూరయ్య కల్లూరి సుబ్రహ్మణ్యం బట్టు రమేష్ గ్రామాల కూటమి నాయకులు పాల్గొన్నారు.





# మంత్రాలయం లో సాంప్రదాయ బండలాగుడు పోటీలు వైభవంగా ముగింపు

మంత్రాలయం,జూన్ 30 నీలగిరి వార్త

మంత్రాలయం మండల కేంద్రంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతుల కష్టానికి,ఎద్దుల శక్తికి ప్రతీకగా నిలిచే ఒక టన్ను బండలాగుడు పోటీలు మంత్రాలయం సంత మార్కెట్‌లో వైభవంగా జరిగాయి. టీడీపీ మండల కన్వీనర్ పన్నాగ వెంకటేశ్ స్వామి, వ్యాసరాజస్వామి ఆధ్వర్యంలో ఆర్గనైజర్ రామకృష్ణ ఈ పోటీలు నిర్వహించారు. పున్నాగ వెంకటేష్ స్వామి, వ్యాసరాజస్వామి, బొంబాయి శివ,ఎంపీటీసీ వెంకటేష్ , టిడిపి పట్టణ అధ్యక్షుడు వరదరాజులు, క్లస్టర్ ఇంచార్జ్ పవన్ కుమార్,ఎస్సై మల్లికార్జున పూజలు నిర్వహించి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో దాదాపు 15 జతల ఎద్దులు ఉత్సాహంగా పాల్గొని ప్రేక్షకులకు వినోదం పంచాయి.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా పన్నాగ వెంకటేశ్ స్వామి మాట్లాడుతూ ఇది కేవలం పోటీ మాత్రమే కాదు.రైతు అన్నదాతగా, ఎద్దు వ్యవసాయానికి వెన్నెముకగా ఉన్న సంస్కృతికి నిదర్శనమని, రైతులను గౌరవించడమే మా ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. వ్యవసాయాన్ని, రైతులను బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని అన్నారు.అనంతరం మొదటి బహుమతి రూ. 20,000 ఇమ్మానియేల్ జట్టు,రెండవ బహుమతి రూ. 15,000 గుండ్రాయి బీమా జట్టు,మూడవ బహుమతి రూ. 10,000 వనికి రాముడు జట్టు కైవసం చేసుకున్నాయి. విజేతలకు పన్నాగ వెంకటేశ్ స్వామి నగదు, బహుమతులు అందజేశారు.





# తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యం నితిన్ నబిన్

నీలగిరి వార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడమే తక్షణ కర్తవ్యమని, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కదలాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పిలుపునిచ్చారు మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ అవుషాపూర్ రాక్ ఎన్క్లేవ్ కది నెరవేరేది అని కాంగ్రెస్ గ్యారంటీ అంటే ఎప్పటికీ నెరవేరదుఅని అన్నారు గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త పోరాటం చేయాలిఅని రాష్ట్రంలో బీజేపీ విక మంత్రి బండి సంజయ్ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రాజ్య సభ సభ్యుడు లక్ష్మణ్ మల్కాజి గిరి ఎంపీ ఈటల రాజేందర్ మెదక్ ఎంపీ రఘు నందన్ రావు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ వివిధ జిల్లా ల బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# భారత నౌకాదళంలో 'ఆల్ రౌండర్'గా మెరిసిన తాళ్లపూడి యువకుడు విహాస్

కొవ్వురు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి: తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలానికి చెందిన యువకుడు విహాస్, భారత నౌకాదళంలో అరుదైన ఘనత సాధించి జిల్లా కీర్తిని జాతీయ స్థాయిలో చాటారు. నౌకాదళంలో లెఫ్టినెంట్ స్థాయికి చేరుకోవడమే కాకుండా, కఠినమైన శిక్షణలో 'ఆల్ రౌండ్ ఆఫీసర్'గా అత్యున్నత పురస్కారాన్ని అందుకొని అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. తాళ్లపూడికి చెందిన స్ఫూర్తి ఆస్పత్రి సి.ఈ.ఓ గూడా విజయ రాజు, మాజీ సర్పంచ్ హరిత రాణిల ఏకైక కుమారుడు విహాస్. చిన్నతనం నుంచే క్రమశిక్షణ, పట్టుదల కలిగిన విహాస్, కోరుకొండ సైనిక్ స్కూల్‌లో తన ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. అప్పటి నుంచే సైనిక సేవలపై మక్కువ పెంచుకున్న ఆయన, నేడు తన లక్ష్యాన్ని చేరుకొని ఆదర్శంగా నిలిచారు. అంతర్జాతీయ స్థాయిలో సత్తామహారాష్ట్రలోని లోనావాలాలో ఉన్న ప్రతిష్ఠాత్మక ఐ.ఎన్.ఎస్ శివాజీ ట్రైనింగ్ కాలేజీలో విహాస్ ఎం.టెక్ పూర్తి చేశారు. 101వ బ్యాచ్‌కు చెందిన ఈ శిక్షణలో ఐదు దేశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. అత్యంత కఠినమైన ఈ శిక్షణలో ఐదు విభాగాల్లో ద్వితీయ స్థానంతో పాటు, ఓవరాల్‌గా 'ఆల్ రౌండ్ ఆఫీసర్' పురస్కారాన్ని దక్కించుకొని, భారత దేశం గర్వించేలా చేశారు. మెరైన్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన విహాస్, తాజాగా లెఫ్టినెంట్‌గా పదోన్నతి పొందారు. త్వరలోనే యుద్ధ నౌకలో తన సేవలందించబోతున్నారు. పూణేలో జరిగిన ఘనమైన అవార్డు ప్రదానోత్సవానికి హాజరైన ఆయన తల్లిదండ్రులు విజయరాజు, హరితలు తమ కుమారుడి ఘనతను చూసి ఆనందంతో ఉప్పొంగిపోయారు. మారుమూల మండలం నుండి వచ్చి, భారత నౌకాదళంలో అత్యున్నత స్థానానికి చేరడం తమకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. విహాస్ సాధించిన ఈ విజయం పట్ల తాళ్లపూడి మండల ప్రజలు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.



# బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా పద్మ యాదవ్

నీలగిరి వార్త




నాగర్ కర్నూల్ జిల్లాలో బిజెపిని మరియు మహిళా మోర్చాను సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మ విజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. పార్టీ నాయకత్వం మహిళా జిల్లా అధ్యక్షురాలుగా నియమించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నికకు సహకరించిన నాయకులకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుందని రాబోయే ఎన్నికలలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీని మహిళలే గట్టే దించుతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయకుండా రాజకీయ లబ్ధి కోసం కుట్రలు చేస్తూ బిజెపిని విమర్శిస్తున్నారని రాష్ట్రంలో కొనసాగుతున్న పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు జిల్లాలో నాయకులను కార్యకర్తలను సమన్వయం చేస్తూ భవిష్యత్తులో ఎన్నో పోరాటాలు నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో మూడు శాసనసభ పార్లమెంటు స్థానంలో బిజెపి విజయం సాధించి రాష్ట్రంలో డబ్బులు ఇంజన్ సర్కారుకు కృషి చేస్తుందని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోచుకొని ఢిల్లీలో నాయకత్వానికి అక్రమంగా దోచిపెడుతున్నారని ఆరోపించారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి మహిళా మోర్చా నిరంతరం పనిచేస్తుందని మహిళల హక్కులను కాపాడినందుకు భవిష్యత్తులో మహిళలను చైతన్యం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని వివరించారు. ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని నిరుద్యోగ సమస్య పరిష్కరించేందుకు ఉద్యోగాలను భర్తీ చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు

# మంథని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

నీలగిరి వార్త :

మంథని మున్సిపల్ కార్యాలయములో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ కౌన్సిల్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్యాలయమునకు అవసరమగు అంశాలను చర్చించారు. మంథని పురపాలక సంఘము పరిధిలో వర్షాకాలం దృష్ట్యా రోడ్లపై నిలిచిన నీరు యు జి డి చాంబర్ లోనికి వెళ్ళుటకు హోల్స్ వేపించుటకు, చెడిపోయిన చాంబర్ లను మరమ్మత్తులు చేపించుట గురించి చర్చించారు. మంథని పురపాలక సంఘము పరిధిలో ఉండబడిన ‾ వద్ద ఉండబడిన కల్వర్ట్ కూలి పోయినందున అట్టి కల్వర్టును మరమ్మత్తులు చేపించుటకు, మంథని పురపాలక సంఘము పరిధిలోని 9వ వార్డులో1, 13వ వార్డులో గల 2 ట్రాన్స్ ఫార్మర్స్ ను ప్రస్తుతము ఉండబడిన ప్రదేశము నుండి వేరే ప్రదేశమునకు తరలించుట గురించి తీర్మానం చేశారు. మంథని పురపాలక సంఘము పరిధిలోని వివిధ వార్డులలో ఉండబడిన 13 కరెంట్ పోల్స్ తరలించుట గురించి ఈ కౌన్సిల్ సమావేశంలో సభ్యులతో చర్చించారు. పలు అభివృద్ధి పనులకు ఆమోదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, పెంటరి రాజు, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్ లు పాల్గొన్నారు.

# రాజకీయ దురుద్దేశంతోనే ప్రత్యేక సవరణ పేరుతో ఓటర్ల రిమూవ్.

**రాజకీయ దురుద్దేశంతోనే ప్రత్యేక సవరణ పేరుతో ఓటర్ల రిమూవ్.**

**తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో.**

**రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అర్హులైన ఓటర్లను తొలగిస్తూ పాలకులు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక (టి ఎస్ డి ఎఫ్) రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజా స్వామికి వేదిక (టి ఎస్ డి ఎఫ్) ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటర్ల సవరణ పై రాజ్యాంగం కల్పించిన ఓటర్ల హక్కులను కాపాడుకుందాం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఎన్ రెడ్డి హంసారెడ్డి అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ వినాయక రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుకు మాత్రమేనని ఆచరణలో స్పెషల్ ఇంటెన్సీ రిమూవ్ గా మారిందని ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో జరిగిన ప్రత్యేక ఓటర్ల సవరణలో కోట్లాది ఓట్లు గల్లంతయ్యాయని అక్కడ వారి రాజకీయ ప్రయోజనాలు నెరవేరాయని అదే దిశలో తెలంగాణ సహా మిగతా రాష్ట్రాల్లో సైతం రాజకీయ లబ్ధి చేకూర్చుకునే విధంగా ఓటర్ల తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఇది ఓటర్ల రివిజన్ కాదని ఓటర్ల రిమూవ్ అని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్ల ప్రత్యేక సవరణ పేరుతో సాధ్యం కానీ విధంగా ఓటర్లకు నిరూపణ పత్రాలు అడగడం ఎంతవరకు సమంజసం మన్నారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే జీవితం అనుభవిస్తున్న ఓటు హక్కు కోసం భారతీయుడుగా నిరూపించుకోమని నిరూపణ పత్రాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం ఎన్నికల కమిషన్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో లక్షలాది ఓట్లను తొలగించే కుట్ర జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు పొందుతాడని అంతేతప్ప 12 రకాల పత్రాలతో వాడు పుట్టిన తేదీ నిరూపణ డాక్యుమెంట్స్ అవసరం ఏముందని ప్రశ్నించారు. ఇప్పటికైనా సర్వేలో పారదర్శకత పాటించి ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా తొలగించకుండా చర్యలు చేపట్టాలని అందుకోసం సర్వే గడువును పొడిగించాలని మ్యాపింగ్ కానీ ఓటర్లకు సైతం ఏన్యూమరేటర్ పారాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుంటి సాకులతో ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలను వామపక్ష సామాజిక ప్రజాసంఘాల కార్యకర్తలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి న్యూ డెమోక్రసీ అధికార ప్రతినిధి జేవి చలపతిరావు ఆర్ ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి జూపల్లి జానకి రాములు న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ ఇనాం ఉమ్మడి జిల్లా బాధ్యులు మహమ్మద్ జుబేర్ హమ్ ఆగ్మీ పార్టీ జిల్లా ఇన్చార్జ్ బోళ్ల రామకృష్ణ వివిధ పార్టీలో ప్రజాసంఘాల నాయకులు ఎల కంటి రాజేందర్ కన్నం వెంకన్న రాచర్ల బాలరాజు సుభాన్ మాస్ సావిత్రి వల్లపు ఉపేందర్ రెడ్డి నర్రా ప్రతాప్ కర్ర రాజిరెడ్డి మాలోత్ సాగర్ ముక్కెర రామస్వామి ఐలయ్య మంద భద్రయ్య ఓదేలు రమేష్ నాగేష్ ప్రభాకర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపల్లి శేషును సత్కరించిన సినీ ప్రముఖులు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 29:

నగరానికి చెందిన ప్రముఖ సినీ రచయిత దర్శకుడు కొత్తపల్లి శేషుకి రెండు తెలుగు రాష్ట్రాల కవితలు కథల పోటీలో ఉత్తమ బహుమతులు లభించాయి. చల్లా సరోజినీ దేవి స్మారక సాహితీ పురస్కారాల కవితల పోటీలలో కొత్తపల్లి శేషు రాసిన " ఆమె అక్షరమైంది" కవిత ప్రథమ బహుమతి సాధించింది. ఇందుకు గాను ఆయనను హైదరాబాద్ రవీంద్ర భారతిలో సినీ ప్రముఖులు తమ్మారెడ్డి భరద్వాజ, ప్రముఖ హాస్యనటుడు శ్రీనివాసరెడ్డి, మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ళ రాఘవేంద్ర, ప్రముఖ సినీ రచయితలు వెనిగళ్ల రాంబాబు, గోపి, శేఖర్, బాషా తదితరుల ద్వారా అత్యుత్తమ కవిత పురస్కారం, నగదు బహుమతి అందుకున్నారు. అలాగే ఆయన రాసిన "జంగమ్మ తల్లి వనం " కథానికకు ఉత్తమ సాహితీ పురస్కారం, నగదు పురస్కారం లభించింది. ఈ నేపథ్యంలో ఆయనను సినీ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి శేషును శ్రీమతి చల్లా సరోజినీ దేవి స్మారక కమిటీ నిర్వాహకులు ప్రముఖ సినీ రచయిత దర్శకుడు చల్లా భానుకిరణ్, వంశీ కిరణ్,సమన్వయకర్తలు మేకా రవీంద్ర, న్యాయ నిర్ణేతలు నీరజా చంద్రన్, జ్వలిత,వెనిగళ్ల రాంబాబు, తదితరులు అభినందించారు.



# ఆస్కీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బీ. జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

**జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్మాణ, కూల్చివేత (కన్స్ట్రక్షన్ అండ్ డెమాలిషన్) వ్యర్థాల నిర్వహణపై నిర్వహించే వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆస్కీ సెంటర్ డైరెక్టర్, మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ బీ. జనార్ధన్ రెడ్డిని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) కమిషనర్ టి. వెంకన్న మంగళవారం హరిత కాకతీయ హోటల్లో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు.



# పతనం అవుతున్న సామ్రాజ్య వాద కార్పోరేట్ ఆర్థిక వ్యవస్థ

**సోషలిస్టు ఆర్థిక వ్యవస్థే సకల సమస్యలకు పరిష్కారం.**

**యంసిపిఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్.**

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త

నేటి ప్రపంచ పరిణామాలు పరిశీలిస్తే సామ్రాజ్య వాద కార్పోరేట్ ఆర్థిక వ్యవస్థ దానికి నేతృత్వం వహిస్తున్న అమెరికా నాయకత్వం లోని పెట్టుబడి దారీ దేశాలు పతనం అవుతున్న తీరు ప్రపంచం ముందు సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ మాత్రమే సరైన ప్రత్యామ్నాయం అని ఋజువు చేస్తున్నాయి అని యంసిపిఐ (యు) అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ అన్నారు.మంగళవారం ఓంకార్ భవన్ అండర్ బ్రిడ్జి వరంగల్ యంసిపిఐ(యు) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.అమెరికా ఇరాన్ పై ఇజ్రాయెల్ తో కలిసి యుద్ధ దాడులు చేసి వేలాది మంది మరణానికి కారణం అవుతూ, ప్రపంచ లో ఆర్థిక వ్యవస్థ కుదేల్ అయి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పర్యావరణం దెబ్బ తిని వాతావరణ సమతుల్యత లోపిస్తుంది, ఇరాన్ ను లొంగదీసుకోవాలని అమెరికా చేసిన కుయుక్తులు దెబ్బ తిని ప్రపంచం ముందు తలవంచుకుని నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు.ఈ పరిస్థితుల్లో అలీన విధానం ను కోల్పోయి సామ్రాజ్య వాద అమెరికా ముందు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ తలవంచుకుని విధించిన ఆంక్షలను అమలు కు పూనుకోవడం సిగ్గు చేటు అని అన్నారు.దేశంలో అన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలను దెబ్బతీస్తుంది అని దేశం లో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తుందని, పౌరసత్వం ను రద్దు చేసే కుట్ర లో నే "సర్" పేరు తో ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపట్టింది అని ఇది పెద్ద కుట్ర అని ప్రజాస్వామ్య వ్యవస్థను కూని చేసే చర్య అని అన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితుల్లో దేశంలో కమ్యూనిస్టు వామపక్ష




శక్తులు ఐక్యం కావడం తప్ప మరో మార్గం లేదని అందుకు అనుగుణంగా యంసిపిఐ(యు) కృషి చేస్తుంది అని అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా యంసిపిఐ(యు) లో భిన్నాభిప్రాయాలు కలిగి విడివిడిగా పని చేస్తున్న నాయకత్వం జూన్ 29 వ తేదీన వరంగల్ నగరం లో ఏకీకరణ నిర్మాణ రాష్ట్ర సదస్సు జరిగింది అని ఈ సదస్సులో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా కామ్రేడ్ గాదగోని రవి ని సదస్సు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.23 మంది రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గా,70 మందితో రాష్ట్ర కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.ఈ మీడియా సమావేశం లో నూతన రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి.పార్టీ పోలిట్బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపెందర్ రెడ్డి, మోర్తాల చందర్ రావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సింగతి సాంబయ్య,పెద్దారపు రమేష్, యన్ రెడ్డి హంసా రెడ్డి, కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు నర్రా ప్రతాప్,కర్ర రాజిరెడ్డి, మాలోతు సాగర్, మాస్ సావిత్రి, ముక్కెర రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో నాణ్యత, జవాబుదారీతనం పెరగాలి

**కమిషనర్ టి. వెంకన్న.**

**కమర్షియల్ సంస్థల్లో తప్పనిసరిగా రెండు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలి.**

**విధులకు దీర్ఘకాలంగా గైర్హాజరవుతున్న సిబ్బందిని గుర్తించి చర్యలు చేపట్టాలి.**

**34వ డివిజన్ శివనగర్‌లో ఆకస్మిక తనిఖీలు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నగర పారిశుద్ధ్య నిర్వహణలో నాణ్యత పెంపు, సమర్థవంతమైన సేవలందింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని 34వ డివిజన్ పరిధిలోని శివనగర్, తదితర ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించిన కమిషనర్ పారిశుద్ధ్య నిర్వహణ, వీధుల పరిశుభ్రత, చెత్త సేకరణ, డ్రైనేజీల నిర్వహణ, పారిశుద్ధ్య కార్మికుల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్థానిక వార్డు కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా రోజువారీ సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. చెత్త సేకరణలో స్పష్టమైన పురోగతి కనిపించేలా కార్యాచరణ రూపొందించాలని, చెత్త సేకరణ వాహనాలకు సంబంధించిన సాంకేతిక సమస్యలను వెంటనే గుర్తించి శానిటేషన్, ఇంజినీరింగ్ విభాగాలు సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు.నగరంలోని అన్ని కమర్షియల్ దుకాణాలు తప్పనిసరిగా రెండు డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేసుకోవాలని, ఇంకా ఏర్పాటు చేయని వ్యాపార సంస్థలు వారం రోజుల్లోగా వాటిని ఏర్పాటు చేసేలా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే గృహాల నుంచి చెత్త సేకరణ కోసం నాలుగు రకాల వ్యర్థాల వర్గీకరణకు అనుగుణంగా డస్ట్ బిన్ ల వినియోగాన్ని ప్రోత్సహించాలని పేర్కొన్నారు.పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజూ ఉదయం 5.20 గంటలలోపు హాజరు నమోదు పూర్తి కావాలని, విధులకు సుదీర్ఘకాలంగా హాజరుకాని సిబ్బంది వివరాలను సేకరించి ప్రత్యేక జాబితా రూపొందించాలని ఆదేశించారు. తరచూ గైర్హాజరవుతున్న వారిని గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమంపై కూడా కమిషనర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. ఉద్యోగుల ఈపీఎఫ్ (జూఫీ) చందాలు క్రమం తప్పకుండా వారి ఖాతాల్లో జమ అవుతున్నాయా, ఇందుకు అమలులో ఉన్న విధానం ఏమిటనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓ్రపతి వార్డులో స్వచ్ఛ ఆటోల నిర్వహణ, చెత్త సేకరణ విధానం, డ్రైనేజీ శుభ్రత కార్యక్రమాల అమలు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార చర్యలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. శానిటేషన్ నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలపై పూర్తి స్థాయి నివేదికను సిద్ధం చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు.పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన నగర నిర్మాణమే జీడబ్ల్యూఎంసీ లక్ష్యమని పేర్కొన్న కమిషనర్, పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ తనిఖీల్లో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్లు భాస్కర్, గోల్కొండ శ్రీను, ఇతర అధికారులు, బల్దియా సిబ్బంది పాల్గొన్నారు.



# వరంగల్ శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయం హుండీ లెక్కింపు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం హుండీలు విప్పి లెక్కింపు జరుపగా
రూ॥ 85,03,997=00 (అక్షరాల ఎనభై ఐదు లక్షల మూడు వేల తొమ్మిది వందల తొంభై ఏడు రూపాయలు ఆదాయం సమకూరినది. ఈ ఆదాయము ను యూనియన్ బ్యాంక్, కె.ఎం.సి బ్రాంచినందు జమచేయనైనది. విదేశీ కరెన్సీ 200 యూ.ఎస్.ఏ డాలర్లు, 260 కెనడా డాలర్లు, 30 యూ.ఏ.ఈ దిరమ్స్, 30 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ పౌండ్స్, 300 సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమన్ కరెన్సీ 2 సింగపూర్ డాలర్లు లభించాయి. హుండీలో వెళ్ళినటువంటి మిశ్రమ బంగారం వెండి తిరిగి హుండీలో వేయనైనది. ఈ హుండీ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ ఉపకమీషనర్ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీ ఈ. గౌరీశంకర్, దేవాలయ ఈ.ఓ ఏ.సి రామల సునీత ప్రధానార్చకులు భద్రకాళి శేషు లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి అధ్యక్షులు జి. నవీన్ ఆధ్వర్యంలో సభ్యులు 200 మంది దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు



# మహిళా సాధికారతపై పార్లమెంటరీ కమిటీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న.

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మహిళా సాధికారతపై పార్లమెంటరీ స్థాయి సంఘం (Committee on Empowerment of Women) సమావేశం మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించారు. యాసిడ్ దాడులు, లైంగిక హింసకు గురైన మహిళలు, బాలికల పునరావాసానికి సంబంధించిన అంశాలపై సబ్ కమిటీ విస్తృతంగా చర్చించింది.బాధిత మహిళలు, బాలికల పునరావాసం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, వాటి అమలు తీరు, పర్యవేక్షణ వ్యవస్థ, విధానాల ప్రభావం, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై కమిటీ సభ్యులు సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.పార్లమెంట్ మహిళా సాధికార కమిటీ చైర్‌పర్సన్ దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పలు కీలక సూచనలు చేశారు.హింసకు గురైన మహిళలు, బాలికలకు తక్షణ రక్షణతో పాటు దీర్ఘకాలిక పునరావాసం, మానసిక ధైర్యం, విద్య, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మరింత సమర్థవంతమైన చర్యలు అవసరమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సూచించారు. ఈ సమావేశంలో మహిళా ఎంపీలతో పాటు మహిళా కమిషన్ సభ్యులు, మహిళా సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం

## బల్దియా అదనపు కమిషనర్ జోనా.

## పదవి విరమణ పొందిన 5 గురు సిబ్బందికి సన్మానం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం అని బల్దియా అదనపు కమిషనర్ ఈసంపెల్లి జోనా అన్నారు. బల్దియా లో సుదీర్ఘకాలం సేవలు అందించి పదవి విరమణ పొందుతున్న సిబ్బంది శ్రీమతి తారా (అటెండర్),తోట వెంకటమ్మ (పారిశుద్ధ్య కార్మికురాలు) ఐలయ్య (పారిశుద్ధ్య కార్మికుడు) రహీమున్నీసా (ఫీల్డ్ వర్కర్) తోట రాజమ్మ (గార్డెన్ కూలీ) లను అదనపు కమిషనర్ శాలువాలతో సత్కరించి జ్ఞాపకాలను ప్రధానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో అదనపు కమిషనర్ మాట్లాడుతూ మునిసిపల్ కార్పొరేషన్ లో సుదీర్ఘం గా సేవలు అందించడం గర్వం గా భావించాలని ప్రజలకు ప్రత్యక్షం గా సేవ చేసే భాగ్యం బల్దియా ద్వారానే లభిస్తుందని,పదవి విరమణ అనంతరం ఉద్యోగులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వారి పిల్లల ఎదుగుదలలో వీరి శ్రమ వేల కట్టలేనిదని ప్రస్తుతం వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత వారి కుటుంబీకుల పై ఉంటుందని,పదవి విరమణ పొందుతున్న సిబ్బంది ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భం గా అదనపు కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో సెక్రెటరీ అనిల్ బాబు సూపరిండెంట్ రావుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




# నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ), అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్మాణ (కన్స్ట్రక్షన్ ) కూల్చివేత (డెమోలిషన్ ) వ్యర్థాల నిర్వహణ అంశంపై మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీర్లు, సంబంధిత అధికారులకు ఒకరోజు నాయకత్వ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ఆస్కీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బి. జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధ్యక్షత వహించారు.
ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్రంలోని 15 మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, పారిశుద్ధ్య విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వీధి వ్యాపారుల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

## స్వానిధి మహోత్సవ్--2026లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వీధి వ్యాపారుల ఆర్థిక స్వావలంబన, జీవనోపాధి భద్రత, సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్ అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్లో నిర్వహించిన స్వానిధి మహోత్సవ్--2026 కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్నీ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వీధి వ్యాపారుల ఆర్థిక ప్రగతి, స్వయం ఉపాధి బలోపేతం, కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలే స్వానిధి మహోత్సవ్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన వీధి వ్యాపారి సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు.జీడబ్ల్యూఎంసీ పరిధిలో వీధి వ్యాపారులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీల సౌకర్యాలు, ఇతర సంక్షేమ పథకాలన్నింటినీ ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ మేళాను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది వీధి వ్యాపారులు పాల్గొన్నారని చెప్పారు.పీఎం స్వనిధి పథకం కింద మొదటి, రెండో, మూడో విడత రుణాలను పెద్దఎత్తున అందిస్తున్నామని తెలిపారు.
పీఎం స్వానిధి పథకం అమలులో గ్రేటర్ వరంగల్ మూడు విడతలలో రుణాల మంజూరులో దేశంలోనే మొదటి స్థానాన్ని సాధించడం విశేష విజయమని పేర్కొన్నారు. పథకంలో నమోదు కాని అర్హులైన వీధి వ్యాపారులకు ఈ మేళా ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు క్యూఆర్ కోడ్ సదుపాయం, బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక సలహాలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు.వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి అవసరమైన ఆర్థిక, సాంకేతిక, డిజిటల్ సేవలను చేరువ చేయడం ద్వారా స్వయం ఉపాధిని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.స్వానిధి మహోత్సవ్‌లో భాగంగా వీధి వ్యాపారులు, వారి కుటుంబ సభ్యులకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆయా పథకాల ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. డిజిటల్ చెల్లింపులను విస్తృతంగా వినియోగిస్తూ ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 48 వేల మంది స్ట్రీట్ వెండర్లు నమోదయ్యారని, కొత్తగా వ్యాపారం ప్రారంభించే వారికి ఎప్పటికప్పుడు నమోదు అవకాశం కల్పిస్తూ, జాబితాను నిరంతరం నవీకరించాలని అధికారులకు సూచించారు.పీఎం స్వనిధి పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతోందని, మొదటి విడతలో 30 వేల మందికి పైగా, రెండో విడతలో 20 వేల మందికి పైగా, మూడో విడతలో 10--11 వేల మందికి పైగా వీధి వ్యాపారులు రుణాలు పొందారని తెలిపారు. ప్రస్తుతం క్రెడిట్ కార్డుల ద్వారా రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు రుణ సౌకర్యం కూడా అందుబాటులో ఉందన్నారు.
కామన్ ఇంటరెస్ట్ గ్రూప్ (జ×+)ల ఏర్పాటుతో వీధి వ్యాపారులు బ్యాంకుల నుంచి దశలవారీగా రూ.75 వేల నుంచి రూ.3 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం ఉందని, ఈ విధానం వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు.అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీధి వ్యాపారులు, మహిళా సంఘాల వివిధ ప్రదర్శన స్టాల్స్‌ను కలెక్టర్ సందర్శించారు. వారు తయారు చేసి విక్రయిస్తున్న వస్తువులు, ఆహార పదార్థాలు, చిరుతిండి ఉత్పత్తులను పరిశీలించి, వాటి తయారీ విధానం, విక్రయాలు, ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఆహార పదార్థాలను రుచి చూసి వారి కృషిని అభినందించారు.కార్యక్రమంలో వీధి వ్యాపారుల పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా వీధి వ్యాపారులు పీఎం స్వానిధి పథకం ద్వారా పొందిన ఆర్థిక సహాయం తమ జీవనోపాధికి ఎలా దోహదపడిందో వివరించారు. ఈ పథకం ద్వారా వ్యాపారాన్ని విస్తరించడంతో పాటు ఆదాయం పెరిగిందని, కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందని తమ విజయగాథలను పంచుకున్నారు. ప్రభుత్వం అందించిన తోడ్పాటుతో స్వయం ఉపాధిలో స్థిరపడగలిగామని వారు తెలిపారు.అనంతరం రుణాలు అందించిన బ్యాంకర్లు, వీధి వ్యాపారులకు శాలువలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వర్, ఉప కమిషనర్ సమ్మయ్య, ఎల్ డిఎం మహేందర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నవీన్ కుమార్, డి ఎం సి రజిత రాణి, టి ఎం సి లు రమేష్ సంబంధిత అధికారులు, వీధి వ్యాపారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# రైతుల సంక్షేమమే ధ్యేయం

## ఖరీఫ్‌లో ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలి

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో దేవాదుల నీటితో ప్రతి రైతుకు సాగునీరు అందేలా చూడాలి.

## ఇరిగేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ పెంచాలి.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండలోని చింతగట్టు నీటిపారుదల చీఫ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారు హనుమకొండ, ములుగు చీఫ్ ఇంజనీర్ లు, ఇతర ఇరిగేషన్అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి సరఫరా, రిజర్వాయర్ల నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, జూన్ నెలలలో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడంతో మెట్టపంట సాగు చేసుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందించడం అత్యవసరమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు సూచించారు.గత రబీ సీజన్‌లో జనగామ జిల్లాలో రికార్డు స్థాయిలో పంట దిగుబడులు రావడానికి గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రధాన కారణమైందని గుర్తుచేశారు. అదే తరహాలో ఈ ఖరీఫ్‌లో కూడా ముందస్తు ప్రణాళికతో సాగునీటి పంపిణీ చేపట్టి రైతుల పంటలను కాపాడాలని అధికారులకు సూచించారు.దేవాదుల ఎత్తిపోతల పథకంలోని ఫేజ్--1, ఫేజ్--2, ఫేజ్--3 మోటర్లను 1-07-2026 నాడు ప్రారంభించి నెల రోజుల పాటు నిర్విరామంగా రిజర్వాయర్లకు నీటి సరఫరా చేయాలని, జులై 15 వతేది నుండి కాలువల ద్వారా పంట పొలాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రిజర్వాయర్లు, చెరువులు, కుంటలను సాధ్యమైనంత మేర నీరు నింపేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో పని చేస్తూ పరిస్థితిని సమీక్షించాలని సూచించారు.సాంకేతిక సామర్థ్యాలు, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించి వర్షాభావ పరిస్థితులను ఒక సవాలుగా స్వీకరించాలని అధికారులకు సూచించారు. "ఇది మనందరికీ ఒక ఛాలెంజ్. సమన్వయంతో పని చేసి ఖరీఫ్ లో దేవాదుల ద్వారా సాగునీరు అందించాలన్నారు. రైతులను రైతుల పంటలను కాపాటమే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు.



# "సుదీర్ఘ సేవలకు ముగింపు..

## హిందీ పండిత్ తీగల సత్యనారాయణకు ఘన వీడ్కోలు"

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాస్త్రాజ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండిత్‌గా సేవలందించిన తీగల సత్యనారాయణ ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో మంగళ వారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిన్ననాటి మిత్రులు మాట్లాడుతూ, తీగల సత్యనారాయణ తన సుదీర్ఘ సేవా కాలంలో క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఆదర్శ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. విద్యార్థుల్లో విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ పెంపొందించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,సహచర ఉపాధ్యాయులు, కౌన్సిలర్లు ఏనుగు జ్యోతి,ఎలా శ్రీనివాస్,మైలారం శ్రీనివాస్,బాల్య మిత్రులు ఎల్లాల ఆనంద రెడ్డి, తాహేర్ పాషా,మోటూరీ మల్లేశం,దుర్గం పరశురాం, కొలిపాక శ్రీనివాస్,లాయక్ పాషా ,విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# గడుగు గంగాధర్ ను పరామర్శించిన ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మంగళవారం నిజామాబాద్ పట్టణంలోని మాజీ డీసీసీ అధ్యక్షులు, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ గారిని వారి నివాసంలో కలిసి పరామర్శించారు. గత వారం ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో సంభవించిన అగ్నిప్రమాదంలో గంగాధర్ నివాస గృహం తీవ్రంగా దెబ్బతినడంతో, జరిగిన నష్టంపై షబ్బీర్ అలీ విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశవ వేణు, మాజీ డిసిసి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# సిఐటీయులో చేరిన విద్యుత్ రంగ ఉద్యోగులు కార్మికులు

**కార్మికులను వేధిస్తే ఊరుకోం: రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ రావు**

మంగళవారం రోజున టి ఎస్ ఈ ఈ యు(సిఐటీయు) కార్మికుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు గంగాధర్, జిల్లా సెక్రెటరీ మోహన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సునీల్ గౌడ్ మరియు ఇతర డివిజన్ ప్రెసిడెంట్లు మరియు సెక్రెటరీ మరియు జిల్లా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ట్రేడ్ యూనియన్ లో నుంచి కార్మికులు టి ఎస్ ఈ ఈ యు(సిఐటీయు) లో చేరడం జరిగింది. ఈ సమావేశంలో ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ రావు కార్మికుల సమస్యల పైన సిఐటీయు ముందుంటుందని వారికి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ముందుండి వారి సమస్యలను తీరుస్తుందని పేర్కొనడం జరిగింది. ఇందులో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ నర్సాగౌడ్, బాలరాజు, లైన్మెన్ బాలేశం, ఎం నర్సింలు, రాఘవచారి, దేవదాస్, అశోక్ రెడ్డి, బి రవికుమార్, ప్రశాంత్, ప్రతాప్, నరేష్ ఇతర కార్మికులు పాల్గొన్నారు



# గ్యాస్, కోడిగుడ్లు, నిత్యావసరాల ధరలు పెరిగినా... మెనూ చార్జీలు మాత్రం పెరగలేదు

### కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నిత్యావసర వస్తువులు, గ్యాస్ సిలిండర్లు, కోడిగుడ్ల ధరలు భారీగా పెరిగినా మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వం చెల్లిస్తున్న మెనూ చార్జీలను పెంచకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు ఆరోపించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మిడ్ డే మీల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ మాట్లాడుతూ, ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ. 6.50, ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు రూ. 10 మాత్రమే ప్రభుత్వం కేటాయిస్తోందని, ఈ మొత్తంతో రెండు కూరలు, నాణ్యమైన భోజనం అందించడం అసాధ్యమని అన్నారు. మార్కెట్లో వంటనూనె, పప్పులు, చింతపండు, టమాట, మిర్చి, ఇతర నిత్యావసర వస్తువులు, గ్యాస్ సిలిండర్ ధరలు విపరీతంగా పెరిగాయని, కానీ మెనూ చార్జీలు మాత్రం సంవత్సరాలుగా పెంచలేదని విమర్శించారు. బియ్యం తప్ప ఇతర సరుకులన్నీ కార్మికులే కొనాల్సి వస్తోందని, అప్పులు చేసి, ఆస్తులు అమ్ముకుని పథకాన్ని కొనసాగిస్తున్న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10 వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. సుప్రీంకోర్టు,




హైకోర్టు సూచనల మేరకు స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే వచ్చే నెల 10వ తేదీ నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీల క్యాంపు కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు కార్యక్రమంలో మర్రి విజయ, బి. రెడ్డి లక్ష్మి, జ్యోతి, ఎండి జుబేదా, నర్సవ్వ, రేఖ, మహేశ్వరి, రజిత, లావణ్య, మమత, పోచమ్మ, కొమరవ్వ, సత్తవ్వ, లక్ష్మి, వరలక్ష్మి, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా





### రూ. 1.71 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 171 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద రూ. 1,71,19,836 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. వీరితోపాటు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదన్నారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక భారం కాకూడదనే లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా 118 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ పథకం కింద రూ. 1,18,13,688, 53 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద రూ. 53,06,148 చొప్పున మొత్తం రూ. 1,71,19,836 విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వివరించారు .ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే అనేక కీలక హామీలను అమలు చేసిందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశ వేణు, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు

# రామారెడ్డి మండలం లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





### రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సౌకర్యార్థం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించి రైతుల ఖాతాల్లో నిధులు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రామారెడ్డి మండలం లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం, రైతులకు పెట్టుబడి వ్యయభారం తగ్గించడం, సాగుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా రైతు భరోసా పథకాన్ని ప్రారంభించడం రైతాంగానికి శుభపరిణామమని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సాయం జమ చేయడం వల్ల పారదర్శకతతో పాటు సకాలంలో పెట్టుబడి అందే అవకాశం కలుగుతుందని తెలిపారు. జిల్లాలో 2025--26 వానాకాలం సీజన్‌లో 10,851 మంది రైతులకు రూ. 9,35,33,533 రైతు భరోసా నిధులు జమయ్యాయని, అలాగే 2025--26 యాసంగి సీజన్‌లో 10,950 మంది రైతులకు రూ. 7,34,81,576 ఆర్థిక సహాయం అందించామని వెల్లడించారు. రెండు ఎకరాలు ఉన్న వారికి రైతుల ఖాతాలో ఇప్పుడు జమ అవుతాయని, మిగితా 9 రోజుల్లో జమ అవుతాయని అన్నారు. అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు రైతు భరోసా సాయం అందేలా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దరఖాస్తులు, అర్హతల పరిశీలన, నిధుల జమ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంతో పాటు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి, డిప్యూటీ ట్రయిని కలెక్టర్ రవితేజ, ప్రవీణ్ గౌడ్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, రామారెడ్డి ఉప సర్పంచ్ నవీన్, ఎంఈఓ, ఏ డి ఏ సుధా మాధూరి, సర్పంచ్ ప్రవీణ్, డి ఏ ఓ మోహన్, తహసీల్దార్ సుమలత, భాను శ్రీ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీ. శే.,బంగారు స్వామినాథం ఆశయాల మహనీయం.

## ఎంప్లాయిస్ రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్

**మీరగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూన్ 30**

కీర్తిశేషులు టీఎన్జీవోల మాజీ రాష్ట్ర అధ్యక్షులు బంగారు స్వామినాథం వర్ధంతి సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ హాజరై స్వామినాథం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా, తాలూకా నాయకులు, వివిధ శాఖల ఉద్యోగ సంఘ ప్రతినిధులు స్వామినాథం విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామినాథం ఆశయాలను కొనసాగిస్తూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, బంగారు స్వామినాథం ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. ఉద్యోగ సంఘాల కార్యకలాపాలకు శాశ్వత వేదికలు ఉండాలనే సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో నిరంతరం చర్చించి రాష్ట్రంలోని దాదాపు ప్రతి జిల్లాలో ఉద్యోగ సంఘ భవనాల నిర్మాణానికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు.తెలంగాణ ఆత్మగౌరవం, ఉద్యోగుల స్వాభిమాన పరిరక్షణ కోసం కూడా స్వామినాథం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు. తెలంగాణకు మద్దతుగా నిర్భయంగా తన గొంతును వినిపించినందుకు ఎదురైన ప్రతికూల పరిస్థితులను సైతంధైర్యంగా ఎదుర్కొన్నారని అన్నారు. ఉద్యోగులను అవమానించే వ్యాఖ్యలను ఏనాడూ సహించకుండా, ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకుఅధికారులను పాలకులను సైతం నిర్భయంగా ప్రశ్నించిన ధీశాలి నాయకుడు స్వామినాథం గారేనని కొనియాడారు.స్వామినాథం చూపిన మార్గం, వారి ఆశయాలు, విలువలు నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొంటూ, వారసులుగా ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, తెలంగాణ ఉద్యోగుల ఆత్మగౌరవం కోసం అదే స్ఫూర్తితో టీఎన్జీవోలు నిరంతరం పనిచేస్తాయని మారం జగదీశ్వర్ స్పష్టం




చేశారు.కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా, తాలూకా నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కీర్తిశేషులు బంగారు స్వామినాథం గారికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపెల్లి కాళీ చరణ్ గౌడ్, రాగి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు ఇరుమల్ల శారద, జిల్లా సహాధ్యక్షులు రవీందర్ రెడ్డి, పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్,కార్యదర్శి వెలిచాల సుమంతరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి,కార్యదర్శి శంకర్, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, జిల్లా నాయకులు గంగారపు రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి సరిత, శైలజ,సూర్య, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, బరిగల శ్రీనివాస్,ఆకుల జీవన్, లవ కుమార్,బోనాల రవి, రాజశేఖర్ రెడ్డి, రెవెన్యూ సంఘం అధ్యక్షులు విజయ్ కుమార్, మల్కా రాజేశ్వరరావు,కామ సతీష్,జలాలుద్దీన్ అక్బర్ లక్ష్మీకాంతయ్య,తాళ్లపల్లి రమేష్ శ్రీనాథ్,శంషుద్దీన్, శ్రీనివాస్, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలి

## జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్ ఫిర్యాదు

**నీలగిరి వార్త కరీంనగర్**




తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో గత వారం రోజుల క్రితం ఎల్లమ్మ గుడిలోకి రానివ్వకుండా అడ్డుకొని, అసభ్యకరమైన పదజాలంతో మహిళలను దుసించుతూ దాడి చేసిన ఘటన పైన ఈ రోజు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు క్యాదాసిప్రభాకర్ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్ ఏ,సీ,పి,ని కలిసి దాడికి పాల్పడిన దోషులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరడమైనది,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల లక్ష్మిన్,రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్ గజ్జల ఆనంద రావు,రాష్ట్ర కార్యదర్శి గోస్కి శంకర్ జిల్లా మహిళా అధ్యక్షులుకొండ్రా స్వరూప,జిల్లా ప్రధాన కార్యదర్శి మానాలా నారాయణ,జిల్లా ఉపాధ్యక్షులుతప్పట్ల అంజయ్య,కరీంనగర్ పట్టణ అధ్యక్షులునక్క అన్వేష్,
జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నాగరాజు,కొత్తపల్లి
మండలఅధ్యక్షులుఓరుగంటి మధు,తదితరులు పాల్గొన్నారు.



# 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి షూటింగ్ చాంపియన్షిప్-2026

## దాసరి శ్రీపాల్ రెడ్డి చైర్మన్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 8 రోజుల పాటు సాగిన 2026 పోటీలు, తెలంగాణ 12 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ రాష్ట్రస్థాయి రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 1260 మంది షూటర్లు పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్థానిక కరీంనగర్ లోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థిని సబ్ జూనియర్స్ గర్ల్స్ విభాగంలో 9వ తరగతి చదువుతున్న కె. హైద్రిక ఉత్తమ ప్రతిభ కనబర్చి రజత పతకము సాధించి, అక్టోబర్ నెలలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయినది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినిని చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి అభినందిస్తూ, పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులుతీసుకొనిరావాలన్నారు. ఇలాంటి పోటీలలో పాల్గొనడం వల్ల పిల్లలో ఏకాగ్రత శక్తి పెరుగుతుందని, విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి డైరెక్టర్ దాసరి స్వప్న రెడ్డి , ఉపాధ్యాయ బృందం మరియు ఇతర విద్యార్థులు ఎంపికైన విద్యార్థినిని అభినందనలు తెలియజేశారు.



# మున్నూరు కాపు సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

**నీలగిరి వార్తా కరీంనగర్**

మున్నూరు కాపు సంఘాలను గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల కోసం జిల్లాల వారీగా వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కొత్తపల్లి మండలం బద్దిపల్లి మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మున్నూరు కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిను కోరారు. మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసిన ప్రతినిధులు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు, యువతకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హులకు ఆర్థిక సహాయం అందించడం వంటిఅంశాలనుప్రస్తావించారు. మున్నూరు కాపు కుటుంబాల సంక్షేమానికి ప్రత్యేకకార్యాచరణ రూపొందించాలనివిజ్ఞప్తిచేశారు.వినతులను ఆలకించిన రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మున్నూరు కాపు సమాజ అభ్యున్నతే తన లక్ష్యమని పేర్కొంటూ సంఘాల బలోపేతం, విద్యార్థుల వసతి గృహాల ఏర్పాటు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీఇచ్చారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సందీప్ పటేల్తో పాటు పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# 'రహవీర్' -- పీఎం రహత్ పథకాలపై అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) సమీక్ష

## ప్రమాద బాధితులను కాపాడితే రూ.25 వేల బహుమతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రహదారి ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో వైద్యం అందించి ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'రహవీర్' మరియు 'పీఎం రహత్' పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం కలెక్టరేట్‌లో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ పథకాల అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదం జరిగిన వెంటనే ప్రజలు స్పందించి బాధితులను సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు.ప్రమాదం జరిగిన తొలి గంట (గోల్డెన్ అవర్)లోపు బాధితుడిని ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను కాపాడిన వారికి కేంద్ర ప్రభుత్వం తరఫున రూ. 25,000 నగదు బహుమతి అందజేస్తుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రూ. 1.5 లక్షల వరకు ఉచిత (క్యాష్‌లెస్) వైద్యం అందించే పీఎం రహత్ పథకం అమలులో ఉందని పేర్కొన్నారు.ఈ పథకం ముఖ్య ప్రయోజనాలు:ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స మరియు ప్రమాదం జరిగిన తేదీ నుంచి 7 రోజుల వరకు ఉచిత వైద్యం. గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు వైద్య ఖర్చుల భారం ప్రభుత్వం భరిస్తుంది.జాతీయ రహదారులు మాత్రమే కాకుండా, ఏ రహదారిపై జరిగిన ప్రమాదానికైనా ఈ పథకం వర్తిస్తుంది. ఈ



పథకానికి
రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రతి బాధితుడు లబ్ధిదారుడే.

**ముఖ్యాంశాలు:**

ప్రమాద బాధితుడికి వెంటనే సహాయం చేసిన ప్రమాద బాధితుడిని సకాలంలో ఆసుపత్రికి చేర్చిన సహాయకుడుకి ప్రోత్సాహకంగా రూ. 25,000 బహుమతి. పోలీసులు లేదా కోర్టుల ఇబ్బందుల భయం అవసరం లేదు. సహాయం చేసిన వారి హక్కులకు చట్టపరమైన రక్షణ ఉంటుంది. ఒక వ్యక్తి సంవత్సరానికి గరిష్టంగా ఐదు సార్లు బహుమతి పొందే అవకాశం ఉంది.

అప్రిసియేషన్ కమిటీ సమావేశం సందర్భంగా నిర్వహించిన అప్రిసియేషన్ కమిటీ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్, జిల్లా రవాణా అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ)తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోటగిరి గ్రామంలో నల్ల పోచమ్మ ఊర పండగ ఘనంగా

**కోటగిరి, జూన్ 30, నీలగిరి వార్త ప్రతినిధి.**



కోటగిరి మండల కేంద్రంలోని కోటగిరి గ్రామస్తులందరూ కలిసి ఆడపడుచులు బోనాలు ఎత్తుకొని నల్ల పోచమ్మ గుడి వద్దకు వెళ్లి ఊర పండగను ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న భక్తులందరూ వచ్చే తమ మొక్కలను తీర్చుకొని వర్షాలు బాగా కొరయాలని పంటలు బాగా పండాలని నల్ల పోచమ్మ అమ్మవారిని వేడుకున్నారు అమ్మవారు ఆజ్ఞ ఇస్తే అన్నీ ఉన్నట్లే అని భక్తులు కొనియాడారు. ఈ ఆలయం ఊరు చివరన రెండు కిలోమీటర్ల దూరంలో రెండు సంవత్సరాల క్రితం అందంగా నిర్మించారు. అప్పటి రాతి విగ్రహాన్ని పక్కనపెట్టి కొత్త విగ్రహాన్ని ఆలయం కట్టినప్పుడు ప్రతిష్టించారు. అప్పుడు యజ్ఞ ఏకాతులు జరిపినందువల్ల అమ్మవారికి శక్తి వచ్చిందని భక్తులు ప్రగాఢ నమ్మకాన్ని వెలిబుచ్చుతున్నారు. అలాగే భక్తుల కోరికలు కూడా మొక్కలు కూడా అనుకున్నవి జరుగుతున్నాయని భక్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి భక్తజనోహం ప్రజలు పాల్గొన్నారు.



# భూ పోరాట సభకు టిఆర్ఎస్ ఉద్యమ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున తరలి రావాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జులై 2 న ఉప్పల్ భగాయత్ లో నిర్వహించే భూ పోరాట సభకు టిఆర్ఎస్ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి రావాలని టిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ నాయకుడు రవీందర్ గుప్తా కోరారు. మంగళవారం ఆయన కామారెడ్డిలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మర్చిపోయిందన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని, ఉద్యమకారుల పక్షాన టిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత అధ్వర్యంలో నిర్వహిస్తున్న భూపోరాట సభకు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్తాఫ్, ఏసు, మమత పాల్గొన్నారు.



# బాలాజీ స్వీట్ హౌస్‌లో బల్లి కలకలం

**సిరిసిల్ల జిల్లాలో ఆహార భద్రత గాల్లో దీపమేనా**

**వినియోగదారుడిపై యజమాని దురుసుతనం**

**అధికారుల పర్యవేక్షణ శూన్యం**

**నీలగిరి వార్త ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ లోపం మళ్లీ బట్టబయలైంది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన పానీపూరి ఉదంతం మరువక ముందే, సిరిసిల్ల పట్టణంలో మరో ఘోర నిర్లక్ష్యం వెలుగుచూసింది. పట్టణంలోని ప్రముఖ 'బాలాజీ స్వీట్ హౌస్' లో లభించిన ఆహార పదార్థాలలో బల్లి కలకలం రేపడం స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్ల పట్టణానికి చెందిన చందు అనే వినియోగదారుడు తన పిల్లల కోసం బాలాజీ స్వీట్ హౌస్‌లో బోంది కార, రింగ్స్, గాటు వంటి స్నాక్స్ కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి చూడగా ఆ తినుబండారాల మధ్య చనిపోయిన బల్లి కనిపించడంతో సదరు వినియోగదారుడు ఒక్కసారిగా కంగుతిన్నాడు. పిల్లల ప్రాణాలతో ముడిపడి ఉన్న విషయాన్ని ప్రశ్నించేందుకు సదరు దుకాణానికి వెళ్లిన బాధితుడికి అక్కడి యజమాని, సిబ్బంది నుండి దారుణమైన సమాధానం ఎదురైంది. కనీసం తప్పు తెలుసుకొని క్షమాపణ చెప్పాల్సింది పోయి.. "ఇంకో కిలో ఎక్కువ తీసుకోపో" అంటూ బాధ్యతారాహిత్యంగా, దురుసుగా ప్రవర్తించారని బాధితుడు చందు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటీవలే జిల్లాలో జరిగిన పానీపూరి ఘటనపై ప్రజలు ఇంకా భయాందోళనల నుండి తేరుకోకముందే, ఇలాంటి ఘటనలు పునరావృతం కావడంపై పట్టణవాసులు తీవ్రంగా మండిపడుతున్నారు. అసలు పట్టణంలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఉన్నారా? లేక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారా? అంటూ బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు. హోటళ్లు, స్వీట్ హౌస్‌లలో కనీస పరిశుభ్రత ప్రమాణాలు పాటించ కపోయినా అధికా రులు తనిఖీలు చేపట్ట కపోవడం వల్లే, వ్యాపారులు ఇంతలా బరితెగి ఓంచి వినియోగదారుల ప్రాణాలతో చెలగాటమా డుతున్నారని విమర్శలు వెలువెత్తు తున్నాయి. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, సదరు స్వీట్ హౌస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా నిరంతర తనిఖీలు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించనున్న సింగరేణి పరిరక్షణ సదస్సుకు కార్మికులు, మహిళా కార్మికులు, టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజిరెడ్డి మాట్లాడారు. సదస్సులో శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు సింగరేణి ప్రస్తుత పరిస్థితులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజిరెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. కొత్త గనులు ప్రారంభించకపోవడం, ఉద్యోగాల కల్పన లేకపోవడంతో కార్మికులు ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తి చేయకుండానే 40 లక్షల టన్నుల ఉత్పత్తి చూపడంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.సింగరేణి కార్మికులకు జీతాలు చెల్లించేందుకు అప్పులు చేసే పరిస్థితి ఏర్పడిందని, సింగరేణిలో బొగ్గు కుంభకోణం జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. జైపూర్ పవర్ ప్లాంట్‌లో 800 మెగావాట్ల పునరుద్ధరణ పనులు కమిషన్ల కోసమే చేపట్టారని ఆరోపిస్తూ, సింగరేణి నిధుల వినియోగంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మేడిపల్లి సంపత్, ఓ. రాజశేఖర్, దాసరి శ్రీనివాస్, బండారి సూరిబాబు, బోరిగం వెంకటేష్, భూపెల్లి కనకయ్య, బర్ల సదానందంతో పాటు పలు గనుల పిట్ కార్యదర్శులు, టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫార్మసీ ఆఫీసర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తా డిఎం అండ్ హెచ్ఓ డా. ఏంజెలా

**టీజీపిఓఏ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో నూతన డిఎం అండ్ హెచ్ఓ కు ఘన సన్మానం**

**నీలగిరి వార్త ప్రతినిధి**

తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాజన్న జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా రాజన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఏంజెలా ని ఘనంగా సన్మానించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రాజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీజీపిఓఏ గౌరవ అధ్యక్షులు వెంకన్న, రాజ్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.లిఈ సందర్భంగా డాక్టర్ ఏంజెలా కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా ఫార్మసీ ఆఫీసర్లు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను సంఘ ప్రతినిధులు వారి దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానంగా ఆల్టర్నేటివ్ కోల్డ్ చైన్ హ్యాండ్లర్ కేటాయింపు, ఈ ఔషధీ డాటా ఎంట్రీ ఇబ్బందులు, ఫార్మసీ ఆఫీసర్ లీవ్ లో ఉన్న రోజులలో ఫార్మసీ స్టోర్ ఇన్చార్జి, ఈ ఔషధీ, ఈ విన్, ఇతర స్టాఫ్ కు అప్పగించడం గురించి చర్చించి, ఫార్మసీ ఆఫీసర్ల పని భారం గురించి కూడా మేడంకి సవివరంగా వివరించడం జరిగింది.ఈ సమస్యలపై స్పందించిన డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఏంజెలా గారు, ఫార్మసీ ఆఫీసర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ నిబంధనల మేరకు సాధ్యమైన అన్ని చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. అలాగే ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఫార్మసీ ఆఫీసర్ల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రజారోగ్య వ్యవస్థలో ఫార్మసీ ఆఫీసర్లు కీలక భూమిక పోషిస్తున్నారని, వారి సమస్యల పరిష్కారం ద్వారా ప్రభుత్వ వైద్య సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవల అందజేత అనే ద్వంద్వ లక్ష్యాలతో సంఘం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ.వో డాక్టర్ అనిత, డిఐవో డా. సంపత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమాదేవి, రజని, ఉపాధ్యక్షురాలు రమ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ సిరి చందన తదితరులు పాల్గొన్నారు.ఫార్మసీ ఆఫీసర్ల సమస్యల పట్ల నూతన డిఎం అండ్ హెచ్ఓ సానుకూలంగా స్పందించడం పట్ల జిల్లా ఫార్మసీ ఆఫీసర్లు మరియు సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు..




# వేములవాడలో వైభవంగా శ్రీ బద్ది పోచమ్మ బోనాల ఉత్సవం

**భక్తులతో స్వయంగా మాట్లాడి, ఇబ్బందులు అడిగి తెలుసుకున్న ఈఓ రమాదేవి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దక్షిణ కాశీగా పేరుగాంచిన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి సన్నిధి భక్తుల జయజయధ్వానాలతో, ఆధ్యాత్మిక కోలాహలంతో మార్మోగింది. సోమవారం నాడు స్వామివారిని దర్శించుకుని పునీతులైన భక్తులు, మంగళవారం తెల్లవారుజాము నుంచే అమ్మవారి ఆలయానికి పోటెత్తారు. తమ ఇలవేల్పు అయిన బద్ది పోచమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాల మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు సాంప్రదాయబద్ధంగా తలపై బోనాలతో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన బోనాలు, పట్నాలు, బెల్లం కళ్ళు , సాక లు , ఓడి బియ్యం, మరియు చీరె సారెలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ప్రాంగణమంతా మంగళహారతులు, కర్పూర నీరాజనాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.క్షేత్రస్థాయిలో ఈవో రమాదేవి పర్యవేక్షణ.. భక్తులకు భరోసారాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు ఆలయ ఈఓ రమాదేవి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. బద్ది పోచమ్మ గుడిలోని క్యూలైన్లు, బోనాల సమర్పణ స్థలాలను నిశితంగా పరిశీలించారు. ఎండ తీవ్రత, రద్దీ దృష్ట్యా భక్తులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతుల్లో లోపాలు రాకుండా చూడాలని అక్కడికక్కడే ఆలయ సిబ్బందికి, అర్చకులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.భక్తుల రక్షణ, పారదర్శకతను పరిశీలించే క్రమంలో ఈఓ క్యూలైన్లలో ఉన్న భక్తుల వద్దకు వెళ్లి, వారు కొనుగోలు చేసిన కల్లు బెల్లం, సాక , మరియు పట్నాల టికెట్లను స్వయంగా తనిఖీ చేశారు. అవినీతికి తావులేదు.. దళారులను నమ్మొద్దు : ఈవో హెచ్చరిక భక్తులతో ఈవో రమాదేవి స్వయంగా ముఖాముఖి మాట్లాడారు. "దర్శనంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? కొబ్బరికాయలు కొట్టే స్థలంలో కానీ, బోనాలు-పట్నాలు సమర్పించే చోట కానీ సిబ్బంది ఎవరైనా మిమ్మల్ని అదనంగా డబ్బులు (పైసలు) డిమాండ్ చేస్తున్నారా?" అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆమె పలు కీలక సూచనలు చేశారు: హుండీలోనే కానుకలు: "భక్తులు ఆలయంలో ఎవరికీ చేతికి రూపాయి కూడా ఇవ్వకూడదు. మీకు తోచిన కానుకలు, ముడుపులు ఏవైనా ఉంటే కేవలం ఆలయ హుండీలోనే వేయాలి." రశీదులు తప్పనిసరి: "దేవస్థాన పూజలు, సేవల కొరకు కేవలం అధికారిక కౌంటర్లలో టికెట్లు మాత్రమే కొనుగోలు చేయాలి."ఫిర్యాదు చేయండి: "భక్తులను ఎవరైనా డబ్బులు అడిగి ఇబ్బంది పెడితే, వెంటనే అక్కడ విధుల్లో ఉన్న ఉన్నతాధికారులకు సమాచారం అందించాలి. లేదా నేరుగా ఈఓ కార్యాలయంలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చు. అవినీతికి పాల్పడే సిబ్బందిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు ఉంటాయి."శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయ విశిష్టత ఒ ప్రాముఖ్యతవేములవాడ క్షేత్ర సందర్శనంలో శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి దర్శనానికి ఒక విశిష్టమైన స్థానం ఉంది. ఇక్కడి సాంప్రదాయం మరియు భక్తుల నమ్మకం ప్రకారం ఈ ఆలయానికి కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి: ప్రథమ దర్శనం – యాత్రా సంపూర్ణం: వేములవాడ వచ్చే భక్తులు మొదట , స్వామివారిని దర్శించుకొని ఆ తరువాత శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఇక్కడ ఎన్ని సంవత్సరాలు నుండి వస్తున్న ఆనవాయితీచల్లని తల్లి.. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి: ఉత్తర తెలంగాణలోనే అత్యంత మహిమాన్వితమైన శక్తి స్వరూపిణిగా బద్ది పోచమ్మ అమ్మవారు పూజలందుకుంటున్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, కలరా, స్మాల్‌పాక్స్ (అమ్మవారు) వంటి వ్యాధులు సోకినప్పుడు, అమ్మవారికి కల్లు సాక పోసి, వేప ఆకులతో పూజిస్తే ఉపశమనం లభిస్తుందని నమ్ముతారు. మంగళ, ఆదివారాల ప్రత్యేకత : వారంలో అన్ని రోజులూ పూజలు జరిగినప్పటికీ, మంగళవారం మరియు ఆదివారాల్లో అమ్మవారికి విశేష పూజల నిర్వహిస్తారు. ఈ రెండు రోజుల్లో వేల సంఖ్యలో మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు వండి, ముత్యాల ముగ్గులు వేసి, పట్నాలు వేయించి అమ్మవారి కృపకు పాత్రులవుతారు.ఈ విధంగా ఆలయ అధికారులు తీసుకున్న ముందస్తు చర్యలు, నిరంతర పర్యవేక్షణ కారణంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.






# మైనార్టీ మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నిజామాబాద్ పట్టణంలోని న్యాక్ సెంటర్‌లో మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో, తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు తమ కుటుంబాలకు అండగా నిలిచి, గౌరవప్రదమైన జీవనం సాగించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు.నిజామాబాద్ జిల్లాలో రూ.1.02 కోట్ల వ్యయంతో మొత్తం 1,700 కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నామని, అందులో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 500 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందించడం సంతోషకరమని తెలిపారు. ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నాయకత్వంలో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని రంగాల్లో మైనార్టీల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.కుట్టు మిషన్లు పొందిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చిన్న పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని, మరికొందరికి కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, నుడా చైర్మన్ కేశ వేణు, రత్నాకర్ , జావిద్ అక్రమ్, ఎం ఏ పహీం , నయీమ్, కరీం, పాప ఖాన్, హఫీస్ లయీక్ ఖాన్ , హరూన్ ఖాన్,మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా లబ్ధిదారులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



## వివిధ సమస్యల పై వచ్చిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల నుండి వినతులను స్వీకరించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు ఈరోజు నియోజకవర్గ పరిధిలో పలువురు ప్రజలు సామాజిక మరియు ప్రజా సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను మాజీ ఎమ్మెల్యే కి వారి నివాసంలో అందజేశారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతులను పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు.అదేవిధంగా, నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు తమ కుటుంబ శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను మాజీ ఎమ్మెల్యే గారికి అందజేసి, కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు



## మనసురాబాద్ లో టిఆర్ఎస్ పార్టీ జండా ను ఆవిష్కరించిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**ఎల్బీనగర్ నీలగిరి వార్త:**

ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ పరిధిలోని సౌత్ ఎండ్ పార్క్ కాలనీ వద్ద టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎలుకొండ రామకోటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సోమవారం రాత్రి పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్యఅతిథిగా విచ్చేసి ఘనంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు పూర్తిగా ఉచిత విద్యా సౌకర్యం కలిగించాలని కోరారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని స్థానాల నుంచి టిఆర్ఎస్ పార్టీ పోటీ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు నరేష్ తాండ్ర శ్రీనివాసరావు సురభి సురేందర్ లలిత లావణ్య మధు సల్వా చారి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐ.పి.ఎస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జులై 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐ.పి.ఎస్ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## రైలు లో తరలిస్తున్న గంజాయి పట్టివేత

### నిందితులు ఇద్దరి అరెస్ట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి రైల్వే స్టేషన్ లో ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో సంబల్పూర్ నుంచి పూణే వెళ్తున్న నాగావళి ఎక్స్ప్రెస్లో ఎండు గంజాయి పట్టుబడింది. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన కామారెడ్డి ఎక్సైజ్ అధికారులు మంగళవారం రైలు ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రైలులో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద నుంచి రూ.5.80 లక్షల విలువైన 10.9 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను ఆర్మూర్ మండలం మామిడిపల్లికి చెందిన అశోక్ కుమార్ మిశ్రా, మహారాష్ట్రకు చెందిన గణేష్ పండిత్గా గుర్తించారు. ఒడిశా రాష్ట్రం రాయ్ఘడ్ నుంచి నాందేడ్కు అక్రమంగా తరలిస్తుండగా వారిని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులను రిమాండ్ చేశామని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ, ట్రెయినీ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ చంద్ర, ఎస్సై శ్రీనివాస్, రావు, ఆర్పీఎఫ్ ఎస్సై, సిబ్బంది ఫరీద్, హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ మునవర్ ఘోరీ, రాజు, పవన్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి










### యూరియా పై అధిక వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### యూరియా పై ఆన్లైన్ యాపను ఎత్తివేయాలి

### డిప్యూటీ ఎమ్మార్వో నవీన్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేత

### నవాబుపేట మండలం అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం**

నవాబ్ పేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ ధర్నాలు బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు. మండల అధ్యక్షుడిని పోలీసులు ఇంటిదగ్గర అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు రావడం జరిగిందని తెలిపారు. మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రస్తుతం యూరియా ఎరువుల కొరత ఆన్లైన్ బుకింగ్ యాప్ లోపాలు బ్లాక్ మార్కెటింగ్ కారణంగా రైతులకు తీవ్ర నష్టం అన్యాయం జరుగుతుంది ఆన్లైన్ లో బుక్ చేసుకున్న యూరియా సొసైటీలో మాయం అవడం క్యూలో ఉన్న పేద రైతులకు దక్కకపోవడం వంటి సమస్యలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు మొబైల్ యాప్ కష్టాలు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా బుకింగ్ చేస్తేనే యూరియా లభిస్తుంది అనడం రైతులకు శాపంగా మారింది స్మార్ట్ ఫోన్లు లేకపోవడం సరైన సిగ్నల్స్ లేకపోవడం యాప్ వాడకంపై సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలామంది రైతులు యూరియా పొందలేకపోతున్నారని ఆయన ధ్వజమెత్తారు.

**గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల భరత్ రెడ్డి మాట్లాడుతూ**

రైతులు క్యూ లైన్ లలో గంటల తరబడి వేచి ఉన్నప్పటికీ ముందుగానే ఆన్లైన్ రికార్డులలో తమ యూరియా బ్యాగులను ఎవరో తీసుకెళ్లినట్లు లేదా డెలివరీ అయినట్లు చూపడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారని ఆయన తెలిపారు బ్లాక్ మార్కెట్ దారి మళ్లింపు సబ్సిడీలపై లభించే వ్యవసాయ యూరియాను కొందరు అక్రమార్కులుగా పారిశ్రామిక అవసరాలకు దారి మళ్ళిస్తున్నారు. మార్కెట్లో ఉన్న కొరతను ఆసరుగా చేసుకొని అధిక ధరలకు అమ్ముకుంటూ రైతులను మోసం చేసి దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు అదేవిధంగా సరైన అవగాహన లేక చాలామంది రైతులు అవసరానికి మించి యూరియా వాడుతున్నారు దీనివల్ల పురుగుల మందుల ఖర్చు పెరగడంతో పాటు భూసారం తగ్గిన క్రమంగా భూములు నిస్సహారంగా మారుతున్నాయని తెలిపారు. ఈ సమస్యలన్నీ తెలపడానికి నవాబుపేట్ మండలంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ సమస్యలపై ఎమ్మార్వోకు వినేతర పత్రం అందజేయడానికి వెళ్లడానికి నిర్ణయించుకున్నామని ఈ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ తరలించడం సరైన నిర్ణయం కాదని ఆయన అన్నారు.

**బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల పురుషోత్తం చారి మాట్లాడుతూ**

ఎక్ మామిడి గ్రామంలో సుమారు డెబ్బై ఎనబై సంవత్సరాల నుంచి సర్వే నంబర్ 628 గల భూమిలో పంటలు వేసుకుని ఎన్నో కుటుంబాలు జీవనోపాధిని చేసుకుంటున్నారు ఆ భూమిని అడవి శాఖ అధికారులు పంటలు వేయకూడదని రైతులను భయభ్రాంతులను గురి చేస్తున్నారని రైతులు విత్తనాలు వేస్తే కేసులు పెడతామని అంటున్నారు. ఆ భూములను అడవి శాఖ అధికారులు స్వాధీనం చేసుకుంటే ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల పురుషోత్తం చారి తెలిపారు. ఈ సమస్యపై ఎమ్మార్వో కు మెమోరండం ఇవ్వడానికి వెళితే అడ్డుకోవడం ఎంతవరకు న్యాయమని తెలిపారు. రైతులకు ఉన్న భూములను అటవీశాఖ అధికారులు పంట వేసుకుంటే అడ్డుకోకుండా ప్రభుత్వం న్యాయం చేయాలని వారికి పట్టాలు చేసి పాసు బుక్కులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ బి ఆర్ ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో. జనరల్ సెక్రెటరీ. మహేశ్వర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల రైతు సంఘం అధ్యక్షులు. మల్లేశం, నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత్ కుమార్, మాజీ కోఆప్షన్ నెంబర్. మహమ్మద్ గౌస్, ముఖ్య నాయకులు ముకుంద్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు. సంతోష్,కెసిఆర్ సేవాదళ్ అధ్యక్షులు మాణిక్ రెడ్డి, పెద్దమీదేపల్లి మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, మాదిరెడ్డిపల్లి యూత్ అధ్యక్షులు శ్రీకాంత్,మూలమడ ఉప సర్పంచ్ శ్రీనివాస్, , సోషల్ మీడియా శేఖర్, సర్వర్, సాజిద్, గోవర్ధన్, శేఖర్, లింగం, యూనిస్, చంద్రశేఖర్, మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ స్థానాచార్యులు ఈశ్వరగారి సురేష్ పదవీ వీడ్కోలు ఘనంగా సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడలో మంగళ వారం రోజున రాజన్న ఆలయ స్థానాచార్యులు ఈశ్వరగారి సురేష్ పదవీ విరమణ పొందుతున్న వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భీమేశ్వర సదన్లో జరిగింది.

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం టిఎన్జిఓస్ స్పెషల్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ స్థానాచార్యులు ఈశ్వరగారి సురేష్ ను ఆలయ ఈఓ రమాదేవి సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి మరియు ఇతర ఉద్యోగులు వారి సేవలను స్మరించుకున్నారు. ఆలయం మరియు యూనియన్ తరఫున వారికి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం, చిత్రపటం అందజేసి ఆశీర్వచనం చేశారు.డిఈఓ భాస్కర శర్మ ఈఈ రాజేష్ ఏఈఓ లు శ్రవణ్ అశోక్ ఆలయ సూపర్డెంట్లు శ్రీనివాస శర్మ నరేందర్ ఆలయ ఉద్యోగులు వేద పండితులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.








## బైక్ దొంగతనం చేసిన నిందితుడికి జైలు శిక్ష, జరిమానా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బైక్ దొంగతనం చేసిన నిందితుడికి 8 నెలల జైలు శిక్ష, రూ.200 జరిమానా విధించిన న్యాయస్థానం.కేసును పకడ్బందీగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందించారు.తేదీ 21.10.2025న రామారెడ్డి మండలానికి చెందిన కాసర్ల రాజేందర్ తన టీఎస్-17-ఎ-8752 నంబరు గల బజాజ్ పల్సర్ మోటార్సైకిల్ను వ్యవసాయ పొలం వద్ద పార్క్ చేసి పనులకు వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి బైక్ కనిపించకపోవడంతో, మరుసటి రోజు రామారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా పరిసర ప్రాంతాల సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, పాత నేరస్తుల కదలికలను విశ్లేషించి లిమిట్టపల్లి లక్ష్మణ్ (32)లిను నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు.విచారణ సందర్భంగా సాక్ష్యాధారాలను పరిశీలించిన కామారెడ్డి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. సుధాకర్ నేరం రుజువైనందున నిందితుడికి 8 నెలల జైలు శిక్షతో పాటు రూ.200 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో ప్రభుత్వ తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ యం. రజనీ, సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన రామారెడ్డి ఎస్ హెచ్ ఓ పి. రాజశేఖర్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సీడీవో ఆర్. సాయిలులను జిల్లా ఎస్పీ అభినందించారు.

